# శుభోదయం!
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

ఆంధ్ర ప్రదేశ్ సంచిక :02 సంపుటి :178 ఎడిటర్ : వి. శ్రీనివాసరావు పేజీలు :8 బుధవారం సెప్టెంబర్ 17 2025


## వివేకా హత్య కేసులో
# కొత్త మలుపు...



## సునీతకు సుప్రీంకోర్టు కీలక సూచన

-వైఎస్ వివేకా హత్య కేసు విచారణలో కీలక పరిణామం
-నిందితుల బెయిల్ రద్దు పిటిషన్లపై విచారణ వాయిదా
-కేసు విచారణ కొనసాగింపుపై ట్రయల్ కోర్టులో పిటిషన్ వేయాలని సునీతకు సూచన
-రెండు వారాల్లోగా పిటిషన్ దాఖలు చేయాలని ఆదేశం
-పిటిషన్‌పై 8 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టుకు గడువు
-ట్రయల్ కోర్టు తీర్పు తర్వాతే బెయిల్ రద్దుపై విచారణ జరుపుతామని స్పష్టం

మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణలో ఒక కీలక మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగించాలా వద్దా అనే అంశంపై నిర్ణయం తీసుకునే అధికారాన్ని సర్వోన్నత న్యాయస్థానం ట్రయల్ కోర్టుకు అప్పగించింది. నిందితులకు మంజూరు చేసిన బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ వివేకా కుమార్తె సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ కీలక ఆదేశాలు జారీ చేసింది.విచారణ కొనసాగింపు ఆవశ్యకతను తెలియజేస్తూ రెండు వారాల్లోగా ట్రయల్ కోర్టులో కొత్తగా ఒక పిటిషన్ దాఖలు చేయాలని సుప్రీంకోర్టు డాక్టర్ సునీతారెడ్డికి సూచించింది

2

## తెలంగాణలో అసమర్థ పాలన కొనసాగుతోంది:

-నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురు వ్యక్తులు
-మూడు రోజులు గడుస్తున్నా వెలికితీయకపోవడంపై ఆగ్రహం
-ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఘటనలో మృతదేహాలను ఇప్పటికీ గుర్తించలేదని విమర్శ



2

## ఆరోగ్యశ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది

ఏడాదిన్నరగా రూ. 2500 కోట్ల బకాయిలు పెండింగ్‌లో పెట్టారని ఆరోపణ
ప్రైవేట్ బీమాతో ముడిపెట్టి పథకాన్ని భ్రష్టు పట్టిస్తున్నారని విమర్శ
ట్రస్ట్ విధానంలోనే ఆరోగ్యశ్రీని కొనసాగించాలని కాంగ్రెస్ డిమాండ్
ఆసుపత్రుల బకాయిలు వెంటనే చెల్లించి, సమ్మె విరమింపజేయాలని సూచన
ప్రజారోగ్యంతో చెలగాటమాడవద్దని ప్రభుత్వానికి హితవు



2



## మండలి చైర్మన్‌కు
# హైకోర్టు షాక్

### ఖర్చుల కింద రూ.10 వేలు చెల్లించాలని ఆదేశం

అమరావతి,సెప్టెంబర్16 : ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ రాజీనామా ఆమోదించాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ నేపథ్యంలో శాసన మండలి చైర్మన్ తరపు న్యాయవాదికి మంగళవారం ఏపీ హైకోర్టు షాక్ ఇచ్చింది. పిటిషన్‌కు కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం ఇవ్వాలంటే అందుకు ఖర్చుల కింద రూ.10వేలు చెల్లించాలంటూ సదరు న్యాయవాదిని ఈ కేసు విచారిస్తున్న జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం 5 గంటల లోపు లీగల్ సర్వీస్ అథారిటీకి ఈ నగదు చెల్లింపులు జరగాలంటూ శాసన మండలి చైర్మన్ తరపు న్యాయవాదికి స్పష్టం చేశారు. జయమంగళవెంకట రమణ..తొలుత టీడీపీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. దీంతో ఆయన ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ కొద్ది నెలలకు ఆయనకు ఎమ్మెల్సీ పదవి కేటాయించి.. శాసన మండలికి పంపారు. అనంతరం తనకు విలువ ఇవ్వడం లేదంటూ 2024, నవంబర్‌లో తన ఎమ్మెల్సీ పదవితోపాటు- వైసీపీకి ఆయన రాజీనామా చేశారు. ఆ లేఖను శాసన మండలి చైర్మన్ కె. మోషేన్ రాజుకు స్వయంగా అందజేశారు. కానీ ఆ లేఖను చైర్మన్ ఆమోదించ లేదు. ఈ నేపథ్యంలో తన రాజీమానా లేఖను ఆమోదించేలా శాసన మండలి చైర్మన్‌ను ఆదేశించాలంటూ జయమంగళ వెంకట రమణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో తమకు కొంత సమయం ఇవ్వాలంటూ శాసన మండలి చైర్మన్ తరపు న్యాయవాది కోర్టుకు కోరారు. ఇప్పటికే చాలా సమయం ఇచ్చామని.. మరింత సమయం అంటే ఎలా అంటూ జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. మరింత సమయం అంటే.. ఖర్చుల కింద రూ. 10 వేలు చెల్లించాలంటూ సదరు న్యాయమూర్తిని ఆదేశించారు. ఈ కేసు తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు.

## జిఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి
ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన



2

## హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను వణికించిన
# 'క్లౌడ్ బరస్ట్'

-హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌ను ముంచెత్తిన భారీ వర్షాలు
-కొండచరియలు విరిగిపడి హిమాచల్‌లో ముగ్గురు దుర్మరణం
-వరద నీటిలో కొట్టుకుపోయిన 20కి పైగా బస్సులు, ఇతర వాహనాలు
-ధ్వంసమైన రోడ్లు, ఇళ్లు, దుకాణాలు.. అస్తవ్యస్తమైన జనజీవనం

ఉత్తర భారతంలోని హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను క్లౌడ్ బరస్ట్ వణికించింది. సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు కురిసిన కుండపోత వర్షాలు, ఆకస్మిక వరదలు ఈ రెండు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ ప్రకృతి బీభత్సానికి హిమాచల్ ప్రదేశ్‌లో ముగ్గురు మృతి చెందగా, రెండు రాష్ట్రాల్లోనూ భారీ ఆస్తి నష్టం సంభవించింది. వంతెనలు, రోడ్లు కొట్టుకుపోవడంతో రవాణా వ్యవస్థ స్తంభించి, జనజీవనం పూర్తిగా అస్తవ్యస్తమైంది.హిమాచల్ ప్రదేశ్‌లోని మండీ జిల్లాలో ఈ వర్షాల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉంది.

2



## ఏపీ వ్యాప్తంగా వెయ్యి ఆలయాలు నిర్మిస్తున్నాం

-: టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు



2

# ఆరోగ్యశ్రీ పథకాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోంది

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా నిర్వీర్యం చేస్తోందని, పేదల ఆరోగ్య సంజీవనిగా ఉన్న ఈ పథకాన్ని "అనారోగ్యశ్రీ"గా మార్చిందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ఆరోపించారు. నెట్వర్క్ ఆసుపత్రులకు ఏడాదిన్నర కాలంగా సుమారు రూ. 2500 కోట్ల బకాయిలు చెల్లించకపోవడమే ఇందుకు నిదర్శనమని ఆమె విమర్శించారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు."పేదల ఆరోగ్య సంజీవని ఆరోగ్యశ్రీ. దివంగత నేత డాక్టర్ వైఎస్సార్ మానస పుత్రిక ఈ పథకం. ఆరోగ్యశ్రీ పేద కుటుంబాలకు మరో పునర్జన్మ. ఎంత పెద్ద జబ్బు చేసినా ప్రాణానికి భరోసా. ఇంతటి మహత్తరమైన పథకాన్ని కూటమి ప్రభుత్వం భ్రష్టు పట్టించింది. ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చింది. ఏడాదిన్నరగా రూ.2500 వేల కోట్లు బకాయిలు ఆసుపత్రులకు పెండింగ్ పెట్టారంటే ఆరోగ్యశ్రీ అమలుపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధి ఏంటో తేటతెల్లమయ్యింది. బకాయిల భారం పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రలో భాగం. ఆరోగ్యశ్రీని చంపి యూనివర్సల్ ఇన్సూరెన్స్ పేరుతో ప్రభుత్వం చేసేది మోసం. పథకాన్ని ప్రైవేట్ బీమాతో ముడిపెట్టడం అంటే ప్రజారోగ్యానికి ఎసరు పెట్టడమే. ఎన్నికల్లో చంద్రబాబు ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా అన్నారు. ఇప్పుడు 10 శాతానికి కుదించి రూ.2.5 లక్షల ప్రైవేట్ బీమాతో సరిపెడుతున్నారు. పేద ప్రజల ప్రాణాలు కాపాడే ఆరోగ్యశ్రీపై ఇన్ని కుట్రలు ఎందుకు? ఎవరిపై ఈ కక్ష? ఎందుకు నిర్వీర్యం చేస్తున్నారు? ఎవరి లాభం కోసం ఇదంతా చేస్తున్నారు? ఏడాదికి ఆరోగ్యశ్రీ కింద రూ.4వేల కోట్ల కేటాయింపుకి మనసు రాని ప్రభుత్వానికి, ఇన్సూరెన్స్ కంపెనీలకు దోచిపెట్టడానికి వేల కోట్లు ఎక్కడ నుంచి వస్తాయి? ఆరోగ్యశ్రీ కింద 1.60 కోట్ల కుటుంబాలకు ప్రభుత్వం చెల్లించే దాని కన్నా.. బీమా కంపెనీలు ఇచ్చేది తక్కువనా? రూ.2.5 లక్షల లోపు ఆరోగ్య బీమా ఏంటి... ఆపై ఖర్చును ట్రస్ట్ చెల్లించడం ఏంటి? దేశంలో ప్రైవేట్ బీమా అమలు చేసిన 18 రాష్ట్రాల్లో తిరిగి 16 రాష్ట్రాలు ప్రభుత్వ ట్రస్ట్ విధానానికి మార్చుకున్నాయి. ప్రైవేట్ బీమా భారం తప్ప లాభం కాదని ఒప్పుకున్నాయి. ట్రస్ట్ విధానంలో ఇంతకాలం నడిచే మన రాష్ట్రంలో, ఇప్పుడు ప్రైవేట్ బీమాను ప్రారంభించడంలో ఆంతర్యం ఏంటో చంద్రబాబు సమాధానం చెప్పాలి. వెంటనే ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రైవేట్ కి లింక్ పెట్టే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోండి. ట్రస్ట్ విధానంలోనే ప్రభుత్వమే ఆరోగ్యశ్రీ పథకాన్ని నడపండి. ఆసుపత్రులకు బకాయిలు పడ్డ రూ.2500 కోట్లను తక్షణం చెల్లించండి. వెంటనే సమ్మెను విరమింపజేయండి. ఉన్నపళంగా ఆరోగ్యశ్రీ సేవలను కొనసాగించేలా చర్యలు చేపట్టండి. ప్రజారోగ్యంపై చెలగాటలు ఆడొద్దని, రాజకీయాలు ఆపాదించవద్దని, ఆరోగ్య శ్రీ సేవలను విస్తరింపజేయాలని కూటమి ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం" అని షర్మిల స్పష్టం చేశారు

# వివేకా హత్య కేసులో కొత్త మలుపు...

ఆ పిటిషన్‌ను స్వీకరించిన నాటి నుంచి 8 వారాల్లోగా దానిపై ఒక నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. ట్రయల్ కోర్టు ఈ విషయంపై స్పష్టత ఇచ్చేంత వరకు నిందితుల బెయిల్ రద్దు పిటిషన్లపై తాము విచారణ చేపట్టబోమని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.విచారణ సందర్భంగా సునీతారెడ్డి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ, ఈ కేసులో మరిన్ని ఆధారాలు వెలుగులోకి రావాల్సి ఉందని, అందువల్ల తదుపరి విచారణ చాలా అవసరమని కోర్టుకు తెలిపారు. బెయిల్‌పై బయట ఉన్న నిందితులు సాక్షులను భయభ్రాంతులకు గురిచేస్తూ, సాక్ష్యాధారాలను తారుమారు చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన సీబీఐ, సుప్రీంకోర్టు ఆదేశిస్తే విచారణను కొనసాగించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని నివేదించింది.తాజా ఆదేశాలతో, వివేకా హత్య కేసు విచారణ భవిష్యత్తు ఇప్పుడు పూర్తిగా ట్రయల్ కోర్టు తీసుకోబోయే నిర్ణయంపైనే ఆధారపడి ఉంది. ట్రయల్ కోర్టు తీర్పు వెలువడిన తర్వాతే సుప్రీంకోర్టులో బెయిల్ రద్దు పిటిషన్లపై విచారణ తిరిగి ప్రారంభం కానుంది.

# జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

హైదరాబాద్,సెప్టెంబర్16

జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్ఆర్డీలో ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్యతరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్‌ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.

# తెలంగాణలో అసమర్థ పాలన కొనసాగుతోంది:

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కొనసాగుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. భారీ వర్షాల కారణంగా హైదరాబాద్‌లో నాలాలో కొట్టుకుపోయిన ముగ్గురి మృతదేహాలను మూడు రోజులు గడుస్తున్నా వెలికితీయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిన ఘటనలో ఆరుగురి మృతదేహాలను ఇప్పటికీ గుర్తించలేకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని అన్నారు. కనీసం తమ ఆప్తులను చివరి చూపు కూడా చూసుకోలేని ఆ బాధిత కుటుంబాల ఆవేదన, గుండెకోత మానవత్వం లేని కాంగ్రెస్‌కు వినిపించడం లేదా? అని ఆయన ప్రశ్నించారు. నాలాల్లో బలి అయిన ముగ్గురి మృతదేహాలను కూడా గుర్తించకపోతే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని కేటీఆర్ హెచ్చరించారు.

# హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలను వణికించిన 'క్లౌడ్ బరస్ట్'

జిల్లాలోని నిర్మీ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి ఒక ఇంటిపై పడటంతో ముగ్గురు అక్కడికక్కడే మరణించారని, మరో ఇద్దరిని సహాయక బృందాలు సురక్షితంగా కాపాడాయని జిల్లా ఎస్పీ సాక్షి వర్మ తెలిపారు. ఇక ధర్మపూర్ పట్టణంలోని బస్ స్టాండ్ పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. వరద ప్రవాహానికి 20కి పైగా ప్రభుత్వ బస్సులు, ఇతర వాహనాలు కొట్టుకుపోయాయని, సమీపంలోని వర్క్‌షాప్‌లు, పంప్ హౌస్‌లు, దుకాణాలు కూడా ధ్వంసమయ్యాయని ఉప ముఖ్యమంత్రి ముఖేశ్ అగ్నిహోత్రి ఫేస్‌బుక్‌లో పేర్కొన్నారు. అటు రాజధాని సిమ్లాలోనూ పలుచోట్ల కొండచరియలు విరిగిపడటంతో ప్రధాన రహదారులు మూసుకుపోయాయి.ఇక, ఉత్తరాఖండ్‌లోనూ పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. ముఖ్యంగా రాజధాని డెహ్రాడూన్‌లోని సహస్రధార, రాయ్‌పూర్, మాల్దేవతా ప్రాంతాలు అతలాకుతలమయ్యాయి. సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి సహస్రధార నది ఉప్పొంగి ప్రవహించడంతో హోటళ్లు, దుకాణాల్లోకి వరద నీరు, బురద చేరి తీవ్ర నష్టం వాటిల్లింది. మాల్దేవతా ప్రాంతంలో ఏకంగా 100 మీటర్ల పొడవైన రోడ్డు వరద ప్రవాహానికి పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.ప్రకృతి విపత్తుపై రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు వేగంగా స్పందించాయి. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి మంగళవారం ఉదయం ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించి, అధికారులతో సమీక్షించారు. సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయని, రహదారులను పునరుద్ధరించే పనులు ముమ్మరం చేశామని ఆయన తెలిపారు. సహస్రధార నదిలో చిక్కుకుపోయిన ఐదుగురిని రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్డీఆర్ఎఫ్), పోలీసులు కలిసి రక్షించారని వెల్లడించారు.మరోవైపు, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం ఉదయం ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామితో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేంద్రం నుంచి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం రెండు రాష్ట్రాల్లోనూ సహాయక బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నాయి.

# ఏపీ వ్యాప్తంగా వెయ్యి ఆలయాలు నిర్మిస్తున్నాం

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణను ఈసారి భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శాస్త్రవేత్తలు పరిశీలించనున్నారని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. మంగళవారం జరిగిన ధర్మకర్తల మండలి సమావేశం అనంతరం ఆయన మీడియాకు కీలక నిర్ణయాలను వెల్లడించారు.

ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి ఆలయాలను నిర్మించాలని నిర్ణయించినట్లు బీఆర్ నాయుడు తెలిపారు. మతమార్పిడులను అరికట్టే లక్ష్యంతో శ్రీవాణి ట్రస్టుకు వచ్చే నిధులను ఈ ఆలయాల నిర్మాణానికి వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆరు ఆలయాల వరకు నిర్మించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ఆయన వివరించారు.ప్రధానంగా శ్రీవారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై చర్చించినట్లు ఛైర్మన్ తెలిపారు. ఈనెల 23న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరగనుండగా, 24 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. సెప్టెంబర్ 24న మీన లగ్నంలో ధ్వజారోహణం ఉంటుందని, అదే రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని వెల్లడించారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పది రోజుల పాటు సిఫార్సు లేఖలపై జారీ చేసే వీఐపీ బ్రేక్ దర్శనాలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు బీఆర్ నాయుడు ప్రకటించారు. ఈనెల 28న జరిగే శ్రీవారి గరుడ సేవకు సుమారు 3 లక్షల మందికి పైగా భక్తులు తరలివస్తారని అంచనా వేస్తున్నామన్నారు. భక్తుల రద్దీలో చిన్నపిల్లలు తప్పిపోకుండా ఉండేందుకు, వారి భద్రత కోసం తొలిసారిగా జియో ట్యాగింగ్ విధానాన్ని అమలు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు.అంతకుముందు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, ఇతర బోర్డు సభ్యులతో కలిసి శ్రీవారి బ్రహ్మోత్సవాల బుక్‌లెట్-2025ను ఆవిష్కరించారు

# సమస్యల పరిష్కారానికై యూటీఎఫ్ 'రణభేరి'

శ్రీకాళహస్తి సెప్టెంబర్ 16 ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై యుటిఎఫ్ రణభేరిని మోగించిందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ఎస్.ఎస్ ప్రసాద్ అన్నారు. ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న ఆర్థిక, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 15వ తేదీన ప్రారంభమైన యుటిఎఫ్ రణభేరి ప్రచార జాత మంగళవారం శ్రీకాళహస్తి పట్టణానికి చేరుకుంది. స్థానిక ఏపీ సీడ్స్ కూడలి వద్ద శ్రీకాళహస్తి ప్రాంత యుటిఎఫ్ నాయకులు జాతాకు ఘన స్వాగతం పలికారు. అక్కడ నుంచి పుచ్చలపల్లి సుందరయ్య భవన్ వరకు బైకు ర్యాలీ నిర్వహించారు.ఉమ్మడి సర్వీసు రూల్సు సమస్యకు కూటమి ప్రభుత్వం పరిష్కారం చూపడం లేదని ప్రసాద్ అన్నారు. బదిలీలు, ప్రమోషన్లు పూర్తయ్యి మూణ్ణెల్లు కావొస్తున్నా ఉపాధ్యాయులను పాత స్థానాల్లోనే కొనసాగిస్తున్నారని, మినిమం టైం స్కేలు జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యా యులకు న్యాయంగా ఇవ్వాల్సిన 12వ పిఆర్‌సి ఊసే లేదని, ఈ కాలంలో కనీసం ఒక్క డిఎ కూడా ఇవ్వకపోగా, రూ.వేలాది కోట్ల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సిపిఎస్ రద్దు విషయం మాట్లాడక పోగా, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన మెమో 57 సైతం అమలు చేయడం లేదని విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారంతోపాటు ఉపాధ్యాయులు స్వేచ్ఛాయుత వాతావరణంలో బోధనపై కేంద్రీకరించే పరిస్థితులను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై యుటియఫ్ చేపట్టిన కార్యక్రమాన్ని




ఉపాధ్యాయులంతా జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎస్ నాయుడు, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల రెడ్డి, రామచంద్రయ్య, మోహన్ బాబు, నిర్మల, మణి గండన్, సూర్య ప్రకాష్, మధు, వెంకటకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పిఎ సి ఎస్ ఛైర్మన్, సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవంలో... -ఎమ్మెల్యే బొజ్జల,



శ్రీకాళహస్తి సెప్టెంబర్ 16 : మండలం లోని కాపుగున్నేరి పిఎసిఎస్ ఛైర్మన్ బత్తి రెడ్డి, సభ్యులు రవీంద్రర్ , నాగరాజు ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల పాల్గొని, ఛైర్మన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి,రైతులకు ఉపయోగపడాలని ఎమ్మెల్యే సూచనలు ఇచ్చారు,అనంతరం ఛైర్మన్,సభ్యులు కలిసి ఎమ్మెల్యే బొజ్జలను ఘనంగా సన్మానించి, కృతజ్ఞతలు తెలియజేశారు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోల ఆనంద్, మాజీ మండల అధ్యక్షులు కామేష్ యాదవ్, సేవా తత్పరుడు టీడీపీ సీనియర్ నాయకులుబొల్లినేని జగన్నాథం నాయుడు, రంగనేని చెంచయ్య నాయుడు, తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

# బైరెడ్డి పల్లె సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు అబ్దుల్ అలీమ్ కి పీహెచ్.డి డిగ్రీ ప్రదానం

బైరెడ్డిపల్లి సెప్టెంబర్16

బైరెడ్డి పల్లె సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు అబ్దుల్ అలీమ్ కి పీహెచ్.డి డిగ్రీ ప్రదానం జరిగింది. కోల్కతాలోని అలియా యూనివర్సిటీ ఉర్దూ విభాగం పరిశోధక విద్యార్థి డి. అబ్దుల్ అలీమ్ కి పీహెచ్.డి డిగ్రీ ప్రదానం చేయబడింది. ఆయన పరిశోధనా ప్రబంధం శీర్షిక "అలి అహ్మద్ ఫాతిమీ యొక్క సాహిత్య సేవల పరిశోధనాత్మక మరియు విమర్శనాత్మక అధ్యయనం" కాగా, ఇది ప్రొఫెసర్ డాక్టర్ నీలోఫర్ ఫిర్దౌస్ పర్యవేక్షణలో పూర్తయింది.

మంగళవారం అలియా యూనివర్సిటీ ఉర్దూ విభాగంలో ఫైనల్ వైవా నిర్వహించబడింది. ఈ సందర్భంలో ప్రముఖ విమర్శకులు, మోహ్సిన్ కాలేజ్ (కోల్కతా) ప్రొఫెసర్ ఒమర్ ఘుజాలి బయటి పరిక్షకులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ దర్?ఖ్షాన్ జరీన్, డాక్టర్ షాహీన్ సుల్తానా, డాక్టర్ సయీద్ అహ్మద్, డాక్టర్ అక్నీమా ఖాతోన్, డాక్టర్ నీలోఫర్ ఫిర్దౌస్ మరియు ఇతర అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు హాజరయ్యారు.డి. అబ్దుల్ అలీమ్, స్వర్గీయ మౌలానా డి. అబ్దుల్ వాహిద్ ఉమరి (రిటైర్డ్ లెక్చరర్, పి.వి.కె.ఎన్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్, చిత్తూరు) కుమారుడు. ఆయన గత 13 ఏళ్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యాశాఖలో పనిచేస్తున్నారు. ప్రస్తుతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బైరెడ్డి పల్లె నందు సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా సేవలందిస్తున్నారు ఆయన విద్యాభ్యాసం హిఫ్జ్-ఎ-ఖుర్?ఆన్ మరియు ఆలిమ్ కోర్సు పూర్తి చేయడం ద్వారా ప్రారంభమైంది. తరువాత ఉర్దూ, చరిత్ర, రాజకీయ శాస్త్రం, అరబిక్ లలో మాస్టర్ డిగ్రీలు సాధించారు. మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్ (%వీ.జు.ూ%) లో గోల్డ్ మెడల్ అందుకున్నారు. అలాగే ఎం.ఫిల్ డిగ్రీని Centre for Social Exclusion and Inclusive Policy (CSSEIP) లో ప్రొఫెసర్ కంచ ఐలయ్య (ప్రసిద్ధ సామాజిక తాత్వికుడు, మేధావి మరియు రాజకీయ విశ్లేషకుడు), ప్రొఫెసర్ పీహెచ్. మహ్మద్ వారి మార్గదర్శకత్వంలో పూర్తి చేశారు. ఆ ప్రబంధం శీర్షిక »»%Education and Social Changes Among Muslims: A Study of Andhra Pradesh%µµ గా ఉంది.ఈ గొప్ప విజయానికి సంబంధించి డి. అబ్దుల్ అలీమ్ కి సాహిత్య మరియు విద్యా వర్గాలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశాయి.





# సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల కళ్ళల్లో చెప్పలేని ఆనందం

ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):
ఏలూరు జిల్లా చింతలపూడిలో ఎక్కడ లేనివిధంగా చింతలపూడి శాసనసభ్యుల వారి కార్యాలయంలో శాసనసభ్యులు చేతుల మీదుగా లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ ఫైల్స్ శాసనసభ్యులు వారి కార్యాలయంలో అప్ప గించగానే అడుగంత ఆలస్యం అవ్వకుండా, పార్టీ కార్యాలయాన్ని పంపించి అమౌంట్ శాంక్షన్ చేయించి వెంటనే లబ్ధిదారులను స్థానిక నాయకులతో కలిసి శాసనసభ్యులు వారి కార్యాలయంకు రమ్మని,ఎంతో పారదర్శకంగా చెక్కులు మాకు అందించి మా కుటుంబాల్లో సంతోషాలు నింపుతున్న ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ కి మా శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

# వ్యవసాయ శాఖ వారి పొలం పిలుస్తుంది కార్యక్రమం

దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఈ రోజు అనగా తేది :16.09.2025 న దోర్నాల మండలం లోని చింతల మరియు తుమ్మల బయలు గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పాల్గొని గ్రామం లో సాగు చేసిన ప్రత్తి, మిరప పంట లను సందర్శించి రైతులకు ఎరువుల యాజమాన్యం మరియు యూరియా




అవుట్ రీచ్ గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది. అలాగే వ్యవసాయ శాఖ ద్వారా అమలు అవుతున్న పథకాలైన అన్నదాత సుఖీభవ, %జూఎెఐఖయిఅ%, ఈ పంట నమోదు, భూసారా పరిరక్షణ పథకాలు గురించి తెలియజేయడం జరిగింది.
అలాగే ప్రకృతి వ్యవసాయం కింద సాగు చేసిన కిచెన్ గార్డెన్ ను సందర్శించి రైతులు రాశాయనిక ఎరువులు వాడవద్దు అని చెప్పడము జరిగింది. ఈ కార్యక్రమం లో %ఝఖు% పరిపూర్ణ, %ఙ్రాజచీఖీ% సిబ్బంది మద్దయ్య, ఆనందరావు, కాసేయ్య, రాజయ్య, ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.






# జీతాలకోసం విధులు బహిష్కరించిన పారిశుద్య కార్మికులు

బిట్రగుంట, (శుభోదయం న్యూస్):
బోగోలుమేజర్ పంచాయతీలో పారిశుద్ధ్యకార్మికులు మంగళవారం జీతాలుచెల్లించేవరకు పనిచేయబోమనివిధులుబహిష్కరించారు. ఈమేరకుబోగోలుఅంబేద్కర్ విగ్రహంవద్ద నిరసనకార్యక్రమం చేపట్టారు. ప్రతినెల 5వతేదీలోపు చెల్లించేవేతనాలు,ఇంతవరకు చెల్లించలేదని, కేవలంపదివేల రూపాయలజీతంతో జీవనం సాగించేతమకు, జీతాలుచెల్లించకపోగా పంచాయితీకార్యదర్శి ఇష్టమైతేనే పనిచేయండని నిర్లక్ష్యంగాసమాధానం చెబుతున్నారన్నారు. గతఐదు సంవత్సరాలనుండి ఎలాంటిపారిశుద్ధ్య పరికరాలుకానీ, సమదుస్తులుకానీ, కనీసం చేతులకుతొడుక్కునే గ్లౌజులు కూడాఇవ్వకపోగా,కోతులుమూతులు కడిగిననీటిలో చేతులు కడుక్కునేందుకుపరిస్తితినెల కొందన్నారు. పంచాయితీలోజరుగుతున్న అవకతవకలపై అధికారులువిచారణ చేపట్టినప్పుడు తమసమస్యలుచెప్పుకునేందుకు ఆప్రాంతాలకు కూడాతమను రానివ్వడంలేదన్నారు. పంచాయతీ అధికారులవిచారణలో లక్షలరూపాయలు పారిశుద్ధ్యపరికరాల కొనుగోలుకుఖర్చుచేసినట్లులెక్కలు చూపుతున్నారని,చిల్లించవలసినదానికిఅదనంగావేలాదిరూపాయలు పన్నులరూపంలో వసూలుచేస్తునారనిచెబుతున్నా జీతాలుచెల్లించేందుకు పంచాయితీలో రూపాయికూడా లేవనిచెప్పడంవిడ్డూరంగాఉందన్నారు. విషయం తెలుసుకున్న మండలపరిషత్ అభివృద్ధిఅధికారి సుబ్రహ్మణ్యం, తెలుగుదేశంమండల కన్వీనర్ నాగేశ్వరరావు, బోగోలుసర్పంచ్ తదితరులువారికినచ్చచెప్పి జీతాలు వెంటనేచెల్లిస్తామనిస్పష్టమైన హామీఇవ్వడంతో సమస్యసద్దుమణిగింది

## రైతు ఆత్మహత్యపై ఆర్డిఓ విచారణ

(శుభోదయం న్యూస్)బిట్రగుంట: బోగోలుమండలం తాళ్లూరులోఇటీవల ఆత్మహత్య చేసుకున్నరైతు ఏసీపోగు మొలకయ్యమృతిపై మంగళవారం కావలిరెవెన్యూడివిజనల్ అధికారి వంశీకృష్ణ విచారణచేపట్టారు. మండలస్థాయి రైతుఆత్మహత్యల విచారణకమిటీసభ్యులు మండల తాసిల్దార్, ఏ డి అగ్రికల్చర్, పోలీస్ అధికారులతో కలిసి రైతుకుటుంబ సభ్యులుతోపాటు గ్రామస్తులతో మాట్లాడి ఆత్మహత్యకు దారి తీసినసామాజిక,ఆర్థికపరిస్థితులు మరియు పంటసమస్యలపై సమగ్ర నివేదికతయారుచేసి,నివేదికను జిల్లాఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. పై కార్యక్రమంలో రైతుకుటుంబ సభ్యులతోపాటు గ్రామపెద్దలు స్థానికరైతులు తదితరులు ఉన్నారు.



# ఆర్ఎస్ఆర్‌లో మెగా హెల్త్ క్యాంపు

బిట్రగుంట, (శుభోదయం న్యూస్): బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలోమంగళవారం దిపూర్ పీపుల్స్ వాలంటరీఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ చేవూరు చిన్న ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులసహాయసహకారాలతో నెల్లూరులోగల మేడికవర్ సూపర్ స్పెషాలిటీవైద్యశాలవారి సౌజన్యంతోమరియు క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నెల్లూరు వారి సహకారంతో మెగాహెల్త్ క్యాంపు నిర్వహించటం జరిగిందనీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు.ఈ శిబిరంలో మెడికవర్ సూపర్ స్పెషాలిటీ మరియు క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ నుండి ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ జె. వి.వి.యన్.ధీరజ్, డాక్టర్ వై సుదర్శన్ రెడ్డి,డాక్టర్ సాహిత్య రెడ్డి మరియు డాక్టర్ లోకేశ్వరి లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ వ్యాదులు నిర్మూలన పై అవగాహన కల్పించారు. ప్రముఖ వైద్యులు న్యూరో సర్జన్ డాక్టర్ ధీరజ్ అవగాహన కల్పిస్తూ నాడీ వ్యవస్థకు సంబంధించిన శస్త్రచికిత్స మరియు మెదడు, వెన్నుపాము,వెన్నెముక కాలమ్ మరియు శరీరంలోని అన్ని భాగాలలోని పరిధీయ నరాలకు గాయం లేదా వ్యాధుల లోపాలతో బాధపడుతున్న రోగుల నిర్ధారణ మరియు చికిత్సకు సంబంధించిన వైద్యము ప్రత్యేకత అని ఆయన అన్నారు.కన్సల్టెంట్ వాస్కులర్ మరియు ఎండో వాస్కులర్ సర్జన్ ప్రముఖ వైద్యులు డాక్టర్ వై.సుదర్శన్ రెడ్డి అవగాహన కల్పిస్తూ నరాలు బలహీనత రక్త ప్రసరణ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు నరాలు,రక్త నరాలు,వెరికోస్ వీన్స్ సమస్యలపై అవగాహన కల్పించారు.డాక్టర్ సాహిత్య రెడ్డి సి పి ఆర్ పై అవగాహన కల్పిస్తూ చెస్ట్ కంప్రెషన్ అనేది గుండెపోటు (కార్డియాక్ అరెస్ట్) సమయంలో ఉపయోగించే అత్యవసర ప్రక్రియలో భాగమని ఇందులో ఛాతీని బలంగా, వేగంగా నొక్కి రక్త ప్రసరణను కొనసాగించడానికి సహాయపడుతుందని. ఛాతీ మధ్యలో చేతితో గట్టిగా మరియు వేగంగా నొక్కడం ద్వారా గుండెను ప్రేరేపిస్తారు, దీనిని నిమిషానికి 100 నుండి 120 సార్లు చేయాలని ఆమె అన్నారు. ప్రముఖ ఆంకాలజిస్ట్ వైద్య నిపుణులు డాక్టర్ లోకేశ్వరి క్యాన్సర్ నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ క్యాన్సర్‌ను నివారించడానికి ధూమపానం మానేయడం, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడం, మద్యపానాన్ని పరిమితం చేయడం అంతే కాకుండా సమతుల్య ఆహారం తీసుకోవడం, సూర్యరశ్మి నుంచి చర్మాన్ని రక్షించుకోవడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటివి చేయాలని ఆమె అన్నారు మరియు టీకాలు వేయించుకోవడం వలన క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయని ఆమె అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ పీవీయన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడానికి మరియు ఆరోగ్య సంరక్షణకు కొరకు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయబడతాయని ఈ శిబిరాలులో ఈసీజీ,రక్తపోటు మరియు చక్కెర పరీక్షలు, బీపీ వంటి సాధారణ పరీక్షలు వంటి అనేక సేవలను అందుబాటులో ఉన్నాయని,ఆరోగ్య



సమస్యలను ప్రారంభంలో గుర్తించడానికి, ప్రజలకు అవగాహన కల్పించడానికి మరియు సమాజంలో మొత్తం ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి ఈ ఆరోగ్య శిబిరాలు ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ క్యాంప్ లో ఏఓ ఆర్వి రమణారెడ్డి ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ డాక్టర్ కె. లక్ష్మి, నేషనల్ సర్వీస్ స్కీమ్ సమన్వయకర్త ఏ.కిరణ్ కుమార్, మెడికవర్ హాస్పిటల్ మార్కెటింగ్ మేనేజర్ సంధ్యారాణి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు



# నీట్ - 2025 లో మెరిసిన బాల అకాడమీ ఆణిముత్యం.

నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం): స్థానిక నంద్యాల జిల్లా లోని, పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ, రవీంద్ర హై స్కూలు పాఠశాలలో 1 వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న దగుడు.రమ్యశ్రీ నేషనల్ ఎలిజిబిలిటి కమ్ఎంట్రన్స్ టెస్ట్ - 2025 (నీట్) లో ర్యాంకును సాధించింది.. ఈ సందర్భముగా పాఠశాల విద్యార్థి అయిన దగుడు. రమ్య శ్రీ మాట్లాడుతూ ఈ రోజు ఈ నా విజయానికి ముఖ్య కారణము మా పాఠశాలలో చదువుకున్న విద్యనే పునాది అని ఇంతటి చక్కటి వాతావరణం కలిగిన పాఠశాల లో నేను చదువుకోవడము నాకు ఎంతో ఆనందము గా ఉన్నదని పాఠశాల డైరెక్టర్ శ్రీ రవీంద్ర కి, కరస్పాండెంట్ శ్రీమతి మాధవీలతకి నా హృదయపూర్వక నమస్కారములు అని తెలిపింది. అనంతరం పాఠశాల డైరెక్టర్ శ్రీ రవీంద్ర, మరియు కరస్పాండెంట్ శ్రీమతి మాధవీలత తమ పాఠశాల విద్యార్థిని అభినందించి, ఇంకా మరెన్నో విజయాలు భవిష్యత్తులో సాధించించాలని, కోరుతూ తమ విద్యార్థిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు

# అధ్వాన్నంగా రహదారులు

ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):
జంగారెడ్డిగూడెం నుండి జిల్లా ప్రధాన కేంద్రమైన ఏలూరు వెళ్ళు ప్రధాన రహదారి చింతలపూడి నియోజకవర్గ పరిధిలోని జంగారెడ్డిగూడెం మండలంలో రోడ్ల పరిస్థితి కూటమి ప్రభుత్వం ఎమో గాని మూడు పార్టీల మూడు కుంటలుగా ఉన్నదని ప్రజలు అనుకుంటున్నారు. ఇదే మార్గంలో ఇదే నెలలో చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు వెళుతున్నారు వస్తున్నారే కానీ వారికి మాత్రం ఈ మూడు కుంటలు NRI రోడ్లు గానే దర్శనమిస్తున్నాయి ఏమో (ఎందుకంటే తాము ప్రయాణిస్తున్న కార్లు సామాన్యులు ప్రయాణం చేయలేని వాహనాలు కారణంగా) అని సందేహంలో ఉన్నారు ప్రజలు ఇప్పటికైనా శాసనసభ్యులు చొరవ



తీసుకొని ఆర్ అండ్ బి అధికారులతో అయినా లేకపోతే తమ సొంత ఎజెండాతోనైనా ఈ మూడు కుంతలనుగా మారిన రోడ్లను మరమ్మతులు చేయించి ప్రయాణకులకు అసౌకర్యంగా లేకుండా చేసి మూడు పార్టీలకు మంచి పేరు వచ్చే లాగా (కూటమి ప్రభుత్వానికి) ఉండాలని కోరుకుంటున్నా చింతలపూడి నియోజకవర్గ ప్రజలు... మరీ ముఖ్యంగా కామవరపుకోట నుండి జంగారెడ్డిగూడెం వెళ్లే ప్రజలు కోరుకుంటూ విజ్ఞప్తి చేస్తున్నారు.ం

## ఎంపీడీవో పోలప్ప ను మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ నాయకులు

తలుపుల, (శుభోదయం న్యూస్): తలుపుల మండలం ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఈరోజు సిపిఐ ,డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో పోలప్పను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నూతన కాలువ గ్రామాలలో నీటి సమస్య ఉందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.



## అమ్మవారిసేవలో మన్నెమాల దంపతులు

బిట్రగుంట,(శుభోదయం న్యూస్):
బోగోలుమండలం కోవూరుపల్లి లోని శ్రీపోలేరమ్మతల్లిని మంగళవారం మాజీ ఏఎంసి చైర్మన్ మన్నెమాలసుకుమార్ రెడ్డిదంపతులు దర్శించుకున్నారు. విశ్వనాథరావుపేట మేజర్ పంచాయితీసర్పంచ్ గండూరు మంజుల, శ్రీనివాసులుకుటుంబసభ్యులఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేకపూజాకార్యక్రమాలు, ముక్కుబళ్ళలో మన్నెమాలదంపతులు పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ బోగోలుమండలంలోని ప్రజలు అమ్మవారిఆశీస్సులతో ధనధాన్యాలు, సుఖశాంతులతో వర్ధిల్లాలనివేడుకున్నామన్నారు. అనంతరం గండూరుదంపతులునిర్వహించిన అన్నసంతర్పణలోవారు పాల్గొన్నారు. పై కార్యక్రమంలో ఆయనవెంట కోవూరుపల్లినాయకులు మోహన్ రెడ్డి, మురళిరెడ్డి, బోగోలుమండలఉపాధ్యక్షుడు మాధవరెడ్డి, ఓబుల్ రెడ్డి, నాగులవరంసర్పంచ్ రేగలగడ్డ రామారావు, మైనారిటీ నాయకుడు షమీవుల్లా తదితరులుపాల్గొన్నారు.



# వరి పంటలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు అవగాహన కార్యక్రమం.



నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): చాపిరేవుల మరియు పాండురంగాపురం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా జిల్లా వనరుల కేంద్రం రైతు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ చెన్నయ్య మాట్లాడుతూ వరి ప్రధాన పంటలో ఎరువులను మోతాదుకు మించి వాడరాదని, ఎకరాకు 96 కిలోల నత్రజని, 32 కిలోల భాస్వరం, 32 కిలోల పొటాష్ లను ఇచ్చే ఎరువులను వేసుకోవాలని తెలిపారు. అలాగే నానో యూరియా మరియు నానో డి.ఏ.పి ఎరువుల వాడుక వలన పర్యావరణ మరియు భూమి కాలుష్యం తగ్గించి నాణ్యమైన దిగుబడులు పొందగలరని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించి పంటలు సాగు చేయాలని ఇందుకు గాను రసాయన ఎరువుల వాడకం తగ్గించాలని సూచించారు. అధిక ఎరువుల వాడకం వలన భూమి చౌడుబారి భూసారం తగ్గుతుందని , తద్వారా పంటల దిగుబడిపై ప్రభావం చూపుతుందని తెలిపారు. కావున రైతులు నానో జీవసంబంధమైన ఎరువులను పంటల సాగులో ఉపయోగించడం అలవర్చుకోవాలని తెలిపారు. అలాగే ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఆచరించి పంటలు సాగు చేయాలని , దీని వలన నాణ్యమైన దిగుబడులు పొందటమే కాకుండా, అధిక మార్కెట్ ధర పొందగలరని తెలిపారు. అలాగే రైతులందరూ తప్పకుండా పంట నమోదు చేయించుకోవాలని ఇందుకుగాను సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి శ్రీ వెంకటేశ్వర రెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారులు బాలలింగామయ్య, శ్రీధర్ , రైతు సేవా కేంద్రం సిబ్బంది మౌనిక, సాలమ్మ మరియు రైతులు పాల్గొన్నారు.



## రాజ్ నాథ్ సింగ్ కు ఘనంగా స్వాగతం పలికిన బిజెపి పార్టీ నేతలు

**నేడు జరిగే తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను జయప్రదం చేద్దాం**

**బిజెపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ భానుక మల్లికార్జున్**

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 16: నేడు జరగబోయే తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ను, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు, మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ లతో కలిసి, బిజెపి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ భానుక మల్లికార్జున్ శాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు. మరి అదేవిధంగా జింఖానా మైదానంలో జరిగే సభ ఏర్పాట్లను, అగ్ర నాయకులతో కలిసి భానుక నర్మద మల్లికార్జున్ పరిశీలించారు. ఈ సందర్భంగా బానుక నర్మద మల్లికార్జున్ మాట్లాడుతూ... నేడు జింఖానా మైదానంలో జరిగే తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను జయప్రదం చేయడం కోసం భారతీయ జనతా పార్టీ సైనికులు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం చేసిన పామూరు మానవత స్వచ్ఛంద సంస్థ



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ తరపున కాకర్ల మాల్యాద్రి అనారోగ్యం తో చికిత్స కోసం సంస్థ ద్వారా 5000/-, వై మాలకొండయ్య రిటైర్డ్ టీచర్ ద్వారా 5000/- ఇవ్వటం జరిగింది . కే. ప్రవీణ్ (కనీయంపాడు) క్యాన్సర్ పేషెంట్ కు సంస్థ తరపున 5000/- గాలంకి. బాలు (ఇనిమెర్ల) పేద విద్యార్థికి 5000/- ఆర్థిక సాయం అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వి.వెంకటేశ్వర రెడ్డి, సెక్రటరీ టి.వెంకటేశ్వర రావు కన్వీనర్ తోట రమేష్ కోశాధికారి ఎం . నారాయణ , బి ఎస్ రంగారెడ్డి ఎం. ముసలయ్య, కొరివి.రమణయ్య,పి. తిరుపతి రెడ్డి,ఎం.తిరుపతి రెడ్డి,జి. భాస్కర్ రెడ్డి, కే. వెంకట కృష్ణా రెడ్డి,పి.రామకృష్ణ,

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం

ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్ ): గత 4 సంవత్సరాలుగా విద్యుత్ సంస్థలు, యాజమాన్యాలు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడం లేదని, తక్షణమే తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ ఉద్యోగులు ఐకాస నాయకుల సర్వసభ్య సమావేశం ఏలూరులో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు,



ఈ సందర్భంగా ఐ.కా.సా నాయకులు మాట్లాడుతూ 17 న్యాయపరమైన డిమాండ్లకు సంబంధించిన విషయాన్ని ఇప్పటికే యాజమాన్యాలకు నోటీస్ ఇచ్చామని , అయినా ఇంత వరకు విద్యుత్ సంస్థలు కానీ, యాజమాన్యాలు కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు,తక్షణమే తమ డిమాండ్లను పరిష్కరించాలని అలా పరిష్కరించి పక్షంలో సెప్టెంబర్ 15 నుండి 20 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యుత్ కార్యాలయాల వద్ద నిరసనలు, ర్యాలీలు, దీక్షలు చేపడతామని విద్యుత్ ఉద్యోగులు స్పష్టం చేశారు.

## తన తండ్రి తిరుపతి రావు పేరు మీదగా పాంప్లెట్స్ రిసిప్ట్ బుక్స్ పోలేరమ్మ తల్లి పూజారికి అందజేసిన మురళి





బాపట్ల జిల్లా, (శుభోదయం న్యూస్) : బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం బుద్ధ గ్రామం ఎస్టి కాలనీ పోలేరమ్మ తల్లి గుడి నిర్మాణంకు అందరూ సహకరించాలి కమిటీ పెద్దలు కోరారు, బుద్ధం గ్రామం పోలేరమ్మ తల్లి గుడి నిర్మాణంకు పాంప్లెట్లు రిసిప్ట్ బుక్స్ పలాలమ్మ తల్లి గుడి పూజారి ఉప్పాల కృష్ణమూర్తి చేతుల మీదగా పోలేరమ్మ తల్లి పూజారికి అందజేశారు ఈ సందర్భంగా ఉప్పాల మురళి మాట్లాడుతూ, బుద్ధం గ్రామంలో ఎస్టి కాలనీలో పోలేరమ్మ తల్లికి గత కొన్ని సంవత్సరాల నుండి ఒక పాకలో పూజలు చేస్తూ ఉన్న యానాదుల కాలనీవాసులు, దాని నిమిత్తం బుద్ధం గ్రామస్తులు లేటు మునుసూబు తమ్ముడు చిన్నబ్బాయి కొడుకు మా నాన్న తిరుపతిరావు పేరు మీదగా పోలేరమ్మ తల్లి రిసిప్ట్ బుక్స్ పాంప్లెట్స్ అందజేయడం జరిగింది, పోలేరమ్మ తల్లి గుడి నిర్మాణానికి అందరూ కూడా సహకరిస్తారని కమిటీ పెద్దలు తెలియజేశారు, అమ్మవారి దీవెనలు అందరికీ ఉండాలి. జై పోలేరమ్మ తల్లికి జై,

## భగవంతుడు మనుషులకు జన్మనిస్తే వైద్యులు పునర్జన్మను ఇస్తారు

**కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులతో కలిసి హాస్పిటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్**



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 16: సికింద్రాబాద్ కంటోన్మెంట్ సంగీత్ చౌరస్తా పరిధిలో మెడీకవర్ హాస్పిటల్ నూతన బ్రాంచ్ ప్రారంభోత్సవంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ లతో కలసి పాల్గొని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... కంటోన్మెంట్ నియోజకవర్గ పేద ప్రజలకు కూడా కార్పోరేట్ వైద్యం అతి తక్కువ ఖర్చుతో అందించాలని, మెడికవర్ హాస్పిటల్ నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ నిర్వాహకులతో పాటు డాక్టర్లు సిబ్బంది, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు






## బ్యాంకు లావాదేవీలపై విద్యార్థులకు అవగాహన

నల్లచెరువు, మండలం రిపోర్టర్ - మాలిక్ బాషా, సెప్టెంబర్ 16(శుభోదయం న్యూస్) : మండల పరిధిలోని ఏపీ ఆదర్శ పాఠశాలలో 9,10,11,12 తరగతులలో ఒకేషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు పాఠశాల వోకేషనల్ ఉపాధ్యాయురాలు బి జ్యోతి ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మండల కేంద్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుకు విద్యార్థులను తీసుకెళ్లి బ్యాంకు లావాదేవీలపై, అక్కడి సిబ్బంది విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులను బ్యాంకుకు తీసుకెళ్లి ప్రాక్టికల్ గా బ్యాంకు లావాదేవీలపై అవగాహన కల్పించడం వలన వారిలో జ్ఞానం పెంపొందుతుందాన్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరగాళ్లు బ్యాంక్ ఖాతాలను ఎలా దొంగలిస్తున్నారు అనే అంశాలపై విద్యార్థులు అవగాన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఓబులేసు, ఉపాధ్యాయురాలు కే.సల్మా,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దోర్నాల మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీల ఎంపిక



దోర్నాల మండల రిపోర్టర్ ఆవులయ్య (శుభోదయం న్యూస్) ప్రకాశం జిల్లా దోర్నాల మండల స్థాయి క్రీడలు నిర్వహణకు గాను సన్నాహక సమావేశం17 న దోర్నాల మండల స్థాయి ఎస్. జి.ఎఫ్ - క్రీడా పోటీల - ఎంపిక గౌరవ కమిషనర్ గారి మరియు డీఈఓ గారి ఆదేశాల మేరకు ... "స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" వారి ఆధ్వర్యంలో మండల స్థాయి "స్కూల్ గేమ్స్" వివిధ క్రీడాంశముల నిర్వహణ కోసం - టోర్నమెంట్స్ కమ్ సెలక్షన్స్ అండర్ -14, అండర్ -17 క్యాటగిరి వారీగా బాల, బాలికలకు దోర్నాల మండల స్థాయి క్రీడా పోటీలు ఈ నెల 17,18 వ. తేదీలలో జరుపుకొనుటకు మండలంలోని వివిధ పాఠశాలల పిడిఎస్ హెచ్ఎంఎస్ ఎంఈఓ బి.మస్తాన్ నాయక్ గారి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి, తేదీలను ఖరారు చేసి, వేదికగా దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఎన్నుకోవడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్యామ్ ప్రసన్న తాంజలి మరియు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్స్ పి. రామా నాయక్ (మండల ఎస్ .జి.ఎఫ్ - కోఆర్డినేటర్), %ఽ% హెచ్. రామా నాయక్ తెలిపారు. ఎస్.జి. ఎఫ్ - మండల స్థాయి క్రీడల నిర్వహణ కోసం క్రీడా మైదానమును డోజర్ తో చదును చేసి, ముస్తాబు చేశారు

## గడ్డి వెంకటమ్మకు ఘన నివాళులు అర్పించిన.. వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండల దొడ్డ వెంకట పల్లి గ్రామానికి చెందిన రెండో వార్డ్ మెంబర్ గడ్డి వెంకట నరసయ్య తల్లి గారైన వెంకటమ్మ సోమవారం ఉదయం చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న పామూరు మండల వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు, వైఎస్ఆర్సిపి అన్ని విధాలుగా మీకు అండగా ఉంటుందని గంగసాని హుస్సేన్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి గ్రీవెన్స్ సెల్ సెక్రటరీ గట్ల విజయ భాస్కర్ రెడ్డి ,సీనియర్ నాయకులు జొన్నలగడ్డి గోవిందయ్య , గడ్డి చిన తిరుపతయ్య ,గడ్డి పెద తిరుపతయ్య , గడ్డి వెంకటేశ్వర్లు , కోటపాటి మాల కొండయ్య , పెదసాని రత్తయ్య , భోగ్యం బాల చంద్ర , కొప్పుల మల్లికార్జున , డా.భోగ్యం హరికృష్ణ , వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## టిడిపి మండల అధ్యక్షులుగా ఎన్నికైన బొల్లా నరసింహారావు అభినందలు తెలిపిన.సిద్ధమూర్తి లక్ష్మీనారాయణ రెడ్డి, బొమ్మన శ్రీనివాసులు

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో పామూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం ఇన్నిమెర్ల గ్రామ ప్రజలు మరియు నాయకులు అధిక సంఖ్యలో బైక్ ర్యాలీలతో బొల్లా నరసింహారావు ఇంటి వద్దకు చేరుకొని ఆయన ను ఇనిమేర్ల సర్పంచ్ సిద్ధ మూర్తి లక్ష్మీనారాయణ రెడ్డి, ఉప సర్పంచ్ బొమ్మన శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మి నారాయణ రెడ్డి, ఒంటి పెంట మాల కొండారెడ్డి, ఎర్రగుంట్ల తిరుపతయ్య, బాలరాజు మల్లికార్జున, రామారావు, అమ్ములూరి దానమయ్య, ఓబులాపురం శేఖర్, దుగ్గిరెడ్డి శివ, దుగ్గిరెడ్డి నరసయ్య, సుత్తినేని కొండయ్య, తదితరులు ఘనంగా సన్మానించారు.






# రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ : ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల, (శుభోదయం న్యూస్) కార్యక్రమాన్ని బాపట్ల పట్టణం 11వ వార్డులో ప్రజలకు నూతనంగా ప్రభుత్వం మంజూరు చేసిన" స్మార్ట్ రేషన్ కార్డు"లను బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ గ్లోరియా, తాసిల్దార్ సలీమా, బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, వార్డు ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, యూనిట్ ఇంచార్జ్ సూరగాని శేఖర్ అధికారులు, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే హనుమంత్ షిండే

జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సయ్యద్ అతిక్, సెప్టెంబర్ 16 (శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే మంగళవారం సందర్శించారు అనంతరం దయాలసిస్ రోగులతో మాట్లాడి రోగుల సమస్యలు తెలుసుకుని సేవలు అందుతున్నాయో లేదో అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే మాట్లాడుతూ...30 పడకల ఆసుపత్రిలో డాక్టర్ల కొరత ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే నిపుణులైన వైద్యులను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం 10 మంది వైద్యులు ఉండేలా చూడాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.రోగులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఆయన వెంట సొసైటీ ఛైర్మన్ నల్చర్ బాలు బీఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు వున్నారు.

# బీర్కూర్ సహకార సంఘం ఇంచార్జీ చైర్మన్‌గా - ఇంగు రాములు



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రం లో సహకార సంఘం ఇంచార్జీ చైర్మన్ గా ఇంగు రాములు నేడు బాధ్యతలు స్వీకరించారు. డి.సి.ఓ రాంమోహన్ జారీ చేసిన ఉత్తర్వులను కార్యదర్శి విట్టల్ రాములు కు అందిస్తూ శుభాకాంక్షలు తేలిపోయారు. ఈ కార్యక్రమం లో ఏ.యం.సి వైస్ ఛైర్మన్ యామ రాములు,మాజీ ఎంపీపీ రఘు,మాజీ ఎంపీటీసీ సందీప్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శశికాంత్,పార్టీ మండల అధ్యక్షులు శంకర్,బస్వరాజ్ పటేల్,కొరిమే రఘు,హైమద్, లాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బీర్కూరు మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్గా గాండ్ల పవన్.



కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా గాండ్ల పవన్ కుమార్ ను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. కామారెడ్డి జిల్లా ఇన్చార్జి మరియు అసెంబ్లీ మండలాల సోషల్ మీడియా కోఆర్డినేటర్ లను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించింది

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో ఉచిత కంటి పరీక్షలు

బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్):కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో ప్రతి మంగళవారం లో భాగంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్టు లయన్స్ క్లబ్ అధ్యక్షులు సీతాల రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో 28 మంది కి పరీక్షలు నిర్వహించిన అనంతరం అందులో 6 మందికి బోధన లయన్స్ హాస్పిటల్ కి రిఫర్ చేసినట్టు తేలిపోయారు ఈ కార్యక్రమం లో ఆప్టమాలజిస్ట్ సతీష్,లయన్స్ క్లబ్ సభ్యులు సంతోష్,ప్రభుదాస్,కిషోర్ లు పాల్గొన్నారు




# స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకోసం కృషి చేయండి

## -సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన పూజల హరికృష్ణ

సిద్దిపేట జిల్లా ప్రతినిది (శుభోదయం న్యూస్) : సిద్దిపేటలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించినట్లు సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ తెలిపారు. హైదరాబాద్ లో మంగళవారం రోజు మల్కాజిగిరి మాజీఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూజల హరికృష్ణ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో గత కొంత కాలంగా జరుగుతున్న పరిణామాలపై సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, స్పందిస్తూ పార్టీలో అంతర్గత విభేదాలపై పార్టీ చూసుకుంటుందని అవేమీ పట్టించుకోవద్దని అండగా తాను నిలబడతానని చెప్పారు అని హామీనిచ్చారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, ఇచ్చిన స్ఫూర్తితో పార్టీ బలోపేతం స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.



# జర్నలిస్టులపై కేసులంటే.... పత్రికా స్వేచ్ఛను కాలరాయడమే

## -టీఎస్ఎస్ డబ్ల్యూజేప రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న



బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయించడమంటే పత్రికా స్వేచ్ఛను కాలరాయడమేనని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం రాక మునుపు జర్నలిస్ట్ లకు చాలా ప్రాముఖ్యత ఉండేదని, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత జర్నలిస్ట్ లపై ప్రభుత్వాలు కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అధికారంలోకి వచ్చి జర్నలిస్ట్ లకు అన్యాయం చేస్తోందని అన్నారు. రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా టీ న్యూస్ బ్యూరో సాంబశివరావుపై అక్రమ కేసులు నమోదు చేసినందుకు తమ అసోసియేషన్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచన చేయకుంటే రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపడతామని అయన హెచ్చరించారు.

# జాతీయ కాంగ్రెస్ వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ తెలంగాణ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఆంకర్ మధు నియమకం

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్): సిద్దిపేట్ జిల్లా చిన్న కోడూరు మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన ఆంకర్ మధు ను జాతీయ కాంగ్రెస్ వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసిన జాతీయ అధ్యక్షులు గురువేంద్ర సింగ్ మెహతా ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంకర్ మధు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యత అప్పగించిన జాతీయ అధ్యక్షుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కష్టపడ్డ ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని ఆంకర్ మధు అన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయడానికి నా వంతు కృషి చేస్తానని అన్నారు. నిత్యం ప్రజల సమస్యలు పరిష్కరించే విధంగా పనిచేస్తానన్నారు..


नेशनल कांग्रेस वर्कर्स कमेटी (NCWC)
NATIONAL CONGRESS WORKERS COMMITTEE, INDIA
A Dedicated Body of Indian National Congress Regd No 5719
Founder & National President Gulvinder Mehta - Email Id :- NCWCTRUST@Gmail.com
WHTS APP - 9211358411
REGD OFFICE :- 12088, Sanjay Colony, Faridabad, NCR Delhi

DATE:- 16/09/2025 APPOINTMENT LETTER

FORM NO:- 1075

NAME :- Ankar Madhu

DESIGNATION :- Telangana Working President

WING :- Youth Wing

PIN CODE :- 502310

RECOMMENDED BY :-

Dear, Ankar, You are Appointed Working president of Telangana, as Immediate Effect With The Consent of Gulvinder Mehta Founder President NCWC

Wish You a Bright Future, Expect You Will Convey The Ideology of Indian National Congress, To The Masses and Contribute To Strenthing Ncwe Organization, Under The Dynamic Leadership of Shri Malikaarjun Kharge Smt Sonia Gandhi, Shri Rahul Gandhi, Smt Priyanka Gandhi Vadra, Shri Sachin Pilot Ji, Shri Gulvinder Mehta, Founder, National President "National Congress Workers Committee.

INSTRUCTIONS :- If A Crimanal Case is Found Against, Ncwc Member or Office Bearer Whose Responsibility Will Be Member Himself, The Office Bearer Who Does Not Make His Executive in 60 Days Than It Will Be Understand That The Officer Does Not Want To Work.
MENIFESTO :- Objective of NCWC Regd Service, Security and Support

ISSUED AND APPROVED BY
Trustee Sagar Mehta

# స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్ సిద్దిపేట శాఖ అవగాహన కార్యక్రమం..

సిద్దిపేట జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్): సిద్దిపేట స్థానిక బిసి సంక్షేమ హాస్టల్ లో స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్ (%ాఖీణ%) సిద్దిపేట శాఖ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ రహిత భారత్, గ్రీన్ ఇండియా కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది..ఈ కార్యక్రమంలో %ాఖీణ% ప్రాంత ప్రముఖ్ స్వామి గారు విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని వివరించి, ప్రతిరోజూ వాడే ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించి ప్లాస్టిక్ బ్రిక్స్ ఎలా తయారు చేయాలో ప్రాక్టికల్ గా చేసి చూపించారు. విద్యార్థులు ఈ పద్ధతిని ఆచరించి ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించడంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మెదక్ %డ% సిద్దిపేట జిల్లాల సంఘటన మంత్రి లక్ష్మీపతి, సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య, విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ భాను, లక్ష్మణ్, తదితరులు విద్యార్థులను పాల్గొన్నారు




# మంత్రి క్యాంప్ కార్యాలయం ముట్టడించిన ఏబీవీపీ నాయకులు..






సిద్దిపేట జిల్లా ప్రతినిధి, (శుభోదయం న్యూస్): అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ హుస్నాబాద్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పూర్తి బకాయిలను వెంటనే విడుదల చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంప్ ఆఫీస్ ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ సావుల ఆదిత్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల మొండి వైఖరి కారణంగా రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో రెండు సార్లు ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని బంద్ కు పిలుపును ఇవ్వడం చూస్తుంటేనే ఈ ప్రభుత్వానికి విద్యావ్యవస్థపై ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని, ఇప్పటికి కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్రపోతూ మన రాష్ట్ర బడ్జెట్లో నిధులు లేవంటూ దసరాకు 600 దీపావళికి 600 కోట్లు ఇస్తామని మాత్రమే హామీ ఇచ్చారు కానీ పూర్తి బకాయిలను చెల్లించి పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సోయి లేదు ఈ రవ్వంత ముఖ్యమంత్రికి మరియు మంత్రులకు, ఇప్పటికే మన రాష్ట్రంలో విద్యార్థులు రోడ్ల పాలయ్యారంటే సగం సగం నిధులు ఇస్తామని చెప్పుతు విద్యార్థులను అడుక్కునేలా చేసి పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి పెండింగ్ లో ఉన్న 8300 కోట్ల పూర్తి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల రాష్ట్రంలో మంత్రులను ముఖ్యమంత్రి ఎక్కడికక్కడ అడ్డుకుంటామని అర్థాంతరంగా మీ ప్రభుత్వాన్ని గద్దెదింపడానికి తెలంగాణ ఉద్యమం తరహాలో మరో ఉద్యమానికి విద్యార్థి లోకం సిద్ధమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాకేష్, నగర కార్యదర్శులు చరణ్, పరశురాం, జేశ్వంత్, జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాజేష్, రాజు, అంజి విద్యార్థులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సంక్షేమం ప్రభుత్వం మరిచిపోయింది

## -పాపన్నపేట మండల అధ్యక్షుడు మల్లొడ్డికృష్ణ

పాపన్నపేట, సెప్టెంబర్ 16 (శుభోదయం న్యూస్): మెదక్ జర్నలిస్టుల సమస్యలను తీర్చడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ పేర్కొన్నారు. సమాచారం శాఖామంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్న అక్రిడేషన్ కార్డు ఇవ్వాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి లేదన్నారు. చిన్న పత్రికలు ఏంప్యానల్ మెంట్ కోసం కేసీఆర్ ప్రభుత్వం నుంచి వేచి చూస్తున్నాయని మరి వాటిని ఎందుకు ఎంప్యానెల్ చేయలేదని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వ పాలన విధానాలనే రేవంత్ ప్రభుత్వం కూడా అనుసరిస్తుందని అందులో ఎలాంటి మార్పు లేదని పేర్కొన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో అక్రిడేషన్ కార్డుల జారీలో భారీగా అవకతవకలు జరిగాయని వాటిని సరి చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రెండు సంవత్సరాలు కూడా సరిపోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. జర్నలిస్టులపై దాడులు చేసి తిరిగి వాళ్లపైన తప్పుడు కేసులు పెడుతుంటే పోలీసులు దాడి చేసిన వాళ్లకే సహాయం అందిస్తూ రిపోర్టర్లను శత్రువులుగా చూస్తున్నారన్నారు. జీతభత్యాలు దేవుడెరుగు అది వచ్చింది లేదు పోయేది లేదు దానికోసం కాలక్షేపం తప్ప జర్నలిస్టులకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడంలో కేసీఆర్ సర్కారును మరిపిస్తున్నారని అదే కాకుండా ప్రభుత్వ అధికారుల అవినీతిని వెలికితీస్తున్న జర్నలిస్టులను టార్గెట్ చేయడం ఎంతవరకు సమంజమసం అన్నారు. అధికారుల అవినీతిని, నిర్లక్ష్యాన్ని, బాధ్యతారాహిత్యాన్ని బయటకి తీయడం వల్లనే ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ విధానాలు ప్రజలలోకి వెళతాయని ఈ చిన్నపాటి విషయాన్ని కూడా ఎమ్మెల్యేల నుండి ముఖ్యమంత్రి స్థాయి వరకు మరిచిపోవడం బాధాకరమన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఇటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అటు మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పదేపదే అనడం తప్ప వాళ్ల కోసం చేసింది శూన్యమన్నారు. మాటలు ఎన్నైనా చెప్పవచ్చుని వాటిని అమలుపరచడం చేసినప్పుడే చెప్పిన మాటలకు సార్ధకత ఉంటుందన్నారు. జీవో ల ప్రకారం ఉన్న జర్నలిస్టులకు అక్రిడేషన్లు కార్డులు ఇస్తే అదే అవార్డులు ఇచ్చినంత గొప్ప అని ఇక అవార్డులు ఇచ్చిన జర్నలిస్టులకు ఒరిగింది ఏమీ లేదన్నారు. అనారోగ్యంతో ఆసుపత్రిపాలైన జర్నలిస్టులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పూర్తిస్థాయిలో బిల్లు చెల్లిస్తే అదే వాళ్లకు పెద్ద అవార్డు అని వాళ్ళ కుటుంబాలు రోడ్డున పడకుండా ఉంటాయని తెలిపారు. అనారోగ్యాల పాలవుతున్న జర్నలిస్టులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి పూర్తి మొత్తం చెల్లించి సంక్షేమం కోసం పాటు పడతామని చెబితే బాగుంటుందని ఈ సందర్భంగా సమాచారం శాఖ మంత్రికి ముఖ్యమంత్రి పాపన్నపేట మండల అధ్యక్షుడు మల్లొడ్డికృష్ణ సూచించారు. ఇప్పటికైన రేవంత్ సర్కార్ స్పందించి జర్నలిస్టులపై మాటిమాటికి ప్రకటన చేయడం కాకుండా వాటిని అమలు చేయడం చేస్తే బాగుంటుందని కోరారు.



# జోగులాంబ గద్వాల జిల్లాలో ఆర్టీఏ విస్తృత తనిఖీలు

## - 44 వాహనాలపై కేసులు






గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా రవాణా శాఖ అధికారులు (ఆర్టీఏ) విస్తృత తనిఖీలు నిర్వహించి అనుమతులు, సరైన పత్రాలు లేని వాహనాలపై చర్యలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మొత్తం 8 స్కూల్ బస్సులు, 36 ప్రైవేట్ వాహనాలపై కేసులు నమోదు చేశారు.

**రెండు బృందాలుగా తనిఖీలు**

లజిల్లాలోని అలంపూర్, మల్దకల్ మండలాల్లో ప్రత్యేక బృందాలుగా అధికారులు తనిఖీలు చేపట్టారు. మొదటి బృందానికి మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ రాములు నేతృత్వం వహించగా, రెండవ బృందానికి అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సాయి శృతి ప్రాతినిధ్యం వహించారు. ఈ కార్యక్రమంలో మరో ఆరుగురు అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు కూడా పాల్గొని వాహనాల పత్రాలు, అనుమతులు పరిశీలించారు.

**వాహనదారులకు హెచ్చరిక**

తనిఖీల అనంతరం అధికారులు మాట్లాడుతూ %-% ప్రయాణాల సమయంలో వాహనదారులు సరైన పత్రాలు, అనుమతులు, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి అవసరమైన అన్ని డాక్యుమెంట్లు తమతో కలిగి ఉండాలని సూచించారు. ఇవి లేని పక్షంలో వాహనదారులపై జరిమానాలు, కేసులు తప్పవని హెచ్చరించారు.

**భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు**

ప్రత్యేకించి విద్యార్థులను తరలించే స్కూల్ బస్సుల విషయంలో నిర్లక్ష్యం అంగీకారముకాదని అధికారులు స్పష్టం చేశారు. పిల్లల ప్రాణాలకు ముప్పు కలిగే విధంగా నిర్లక్ష్యంగా నడుపుతున్న బస్సులపై కఠిన చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తులో మరింత కఠినంగా తనిఖీలు జరుపుతామని హెచ్చరించారు. ఆర్టీఏ అధికారుల ఈ చర్యలతో వాహనదారులు జాగ్రత్తలు పాటించి, అన్ని రకాల పత్రాలను సమకూర్చుకోవాల్సిన అవసరం మరింతగా స్పష్టమైంది.

# ఫీజ్ రియంబర్స్మెంట్ నిధులు విడుదల చేయడంలో

# రాష్ట్ర ప్రభుత్వం మొండి చేయి

**బీజేవైఎం నాయకులు పట్లోల ధనుష్ రెడ్డి**

శంకర్పల్లి, 16 సెప్టెంబర్, (శుభోదయం న్యూస్) ప్రతినిధి ప్రవీణ్: రెండేళ్లుగా రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయాలని విద్యాసంస్థల యాజమాన్యాలు మొత్తుకుంటున్నా రేవంతు సర్కారు మొద్దు నిద్ర నటిస్తుండటం సిగ్గుచేటుకాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఫార్మసీ, బీఈడీ, ఎంబీఏ, ఎంసీఏ, ఇంజినీరింగ్ విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి వచ్చింది.దాదాపు 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారింది. సెమిస్టర్ పరీక్షలు కూడా వాయిదా వేసే పరిస్థితి వస్తుంటే విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి ఏం చేస్తున్నట్లు?

నిరసనలు, నిరాహార దీక్షలు, నిరవధిక బంద్‌లు చేయనున్నట్లు ప్రకటించినప్పటికీ ఎందుకు నోరు మెదపడం లేదు?

'అల్లరి చేయొద్దు' అని ఆర్థిక మంత్రి సుద్దులు చెప్పినంత మాత్రాన యాజమాన్యాలు, విద్యార్థుల గోడు తీరదు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, ఫీజు రీయింబర్స్ ఇవ్వడానికి లేని డబ్బులు ముఖ్యమంత్రి కమిషన్ల ప్రాజెక్టులకు ఎలా వస్తున్నాయి?

ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు డీఏలు ఇవ్వమంటే 'నన్ను కోసుకొని తిన్న పైసలు లేవు' అని చెప్పిన ముఖ్యమంత్రి లక్షల కోట్ల టెండర్లు ఎలా పిలుస్తున్నాడు?

కమిషన్లు దండుకునేందుకు రెండున్నర లక్షల కోట్లకు టెండర్లు పిలుస్తున్న రేవంత్ రెడ్డి.. విద్యార్థుల చదువు పట్ల నీకు శ్రద్ధ లేదా? విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పట్ల ఆలోచనలేదా?

పెద్దమొత్తంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో విద్యాసంస్థలు నడిపించలేని పరిస్థితి వచ్చింది.

బిల్లులు కట్టక పోవడంతో కరెంట్, వాటర్ కనెక్షన్లు కట్ చేస్తున్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేక యాజమాన్యాలు ముఖం చాటేస్తున్నాయి.ఒకవైపు ఫీజు రీయింబర్స్మెంట్ రాక, మరోవైపు ఫీజు బకాయిలు పేరుకు పోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వని పరిస్థితి. సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు కోర్టుల చుట్టూ తిరగాల్సిన దుస్థికి వచ్చింది. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి, కమిషన్లు పొందడంపై ఉన్న చిత్తశుద్ధి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించడం పై లేదు.

ఈ ప్రభుత్వానికి కమిషన్లు దండుకోవడంపై ఉన్న ధ్యాస, విద్యా కమిషన్ ఇచ్చిన రిపోర్టు పై లేదు. ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లిస్తామని



ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మాటలు ఏమయ్యాయి రేవంత్ రెడ్డి?

అతి తక్కువ కాలంలో విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించిన విద్యా శాఖ మంత్రి, ముఖ్య మంత్రిగా నువ్వు చరిత్రలో నిలిచిపోతావు.

ఇప్పటికైనా కళ్ళు తెరిచి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని విద్యార్థుల పక్షాన డిమాండ్ చేస్తున్నారు

# ఈనెల 22 నుండి తుకారం గేట్ పహాడీ హనుమాన్ దేవాలయంలో దేవీ నవరాత్రులు, బతుకమ్మ సంబరాలు

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 16: పహాడీ హనుమాన్ దేవాలయం చైర్మన్ మేకల లక్ష్మణ్ ప్రసాద్ మాట్లాడుతూ 400 సంవత్సరాలు చరిత్ర గల పహాడి హనుమాన్ దేవాలయం మనకు అందుబాటులో ఉండడం మన అదృష్టం అని అన్నారు.ఈ యొక్క దేవాలయం నకు సేవ చేసే భాగ్యం కల్పించినందుకు ఆదం సంతోష్ కుమార్ కి, ఆదం భరత్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.తుకారం గేట్ పహాడీ హనుమాన్ దేవాలయం లో ఈనెల 22 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు బతుకమ్మ సంబరాలు, దేవీ నవరాత్రులు, రావణాసుర వద కార్యక్రమాలు కలవు. ఈ యొక్క కార్యక్రమాల గురించి కమిటీ యొక్క చీఫ్ అడ్వైజర్ ఆదం భరత్ కుమార్ మాట్లాడుతూ, గత పది సంవత్సరాలలో చేయని అభివృద్ధి ఈ యొక్క నూతన దేవాదాయ శాఖ కమిటీ బ్రహ్మాండంగా అభివృద్ధి చేసింది. అలాగే దసరా ఉత్సవాలను కూడా, ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని కోరుకున్నారు. ప్రజలకు, భక్తులకు ఈ యొక్క కార్యక్రమాలు జరిగేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తూ ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలి అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిటీ సభ్యులతోపాటు, కులమతాలకు అతీతంగా, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు




# నూతన ప్రభుత్వ డిగ్రీ కళాశాల పనులు పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్):
పరకాల పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణ పనులను పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో మాట్లాడి పనుల పురోగతి పై సమీక్షించారు.నాణ్యత ప్రమాణాలు పాటించి, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని,ఈ కళాశాల పూర్తి అయితే పరకాల మరియు పరిసర ప్రాంతాల విద్యార్థులకు అత్యుత్తమ విద్యా సదుపాయాలు లభిస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో అధికారులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న మాటేటి రమేష్

తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్):గ్రేటర్ వరంగల్ 17 డివిజన్వసంతాపూర్ లోకి శ్రీరాముల సుక్కమ్మ వయస్సు 80 తప్పిపోయి. వసంతాపూర్ గ్రామం లోకి రావడం జరిగింది.గమనించిన గ్రామస్తులు మాటేటి రమేష్ అనే వ్యక్తికి సమాచారం ఇచ్చారు. సమాచారం తెలుసుకున్న వెంటనే తన దగ్గరికి వచ్చి అడ్రస్ తెలుసుకొని వృద్ధురాలు గ్రామం గుర్రంపేట అని చెప్పగానే తన స్నేహితుల ద్వారా సమాచారం సేకరించి తన కుమారుని సమాచారం చేరవేర్చి తను వచ్చేదాకా బిస్కట్లు ఇచ్చి,నీ కొడుకు వచ్చే వరకు మేము ఉంటమమ్మ భయపడకు ధైర్యం చెప్పి మానవత్వం చాటుకున్నారు



# ప్రభుత్వ ఆదేశాల మేరకు క్రీడలు ప్రారంభించారు

తెలంగాణ స్టేట్ బ్యూరో కటిదల రామారావు (శుభోదయం న్యూస్):ఈరోజు, సంగెం గవర్నమెంట్ పాఠశాల క్రీడలలో సంగెం గీసుకొండ జూన్లో కబడ్డీ వాలీబాల్ కోకో విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొనడం జరిగినది ఈ యొక్క క్రీడలను ఉద్దేశించి మాట్లాడుతూ సంగెం గీసుకొండ జోన్ అధ్యక్షుడు మెట్టుపల్లి ఏలియా చదువుతోపాటు క్రీడల్లో పాల్గొని మంచి ఉన్నంత చదువులో ఉద్యోగాలలో సాధించాలని క్రీడాకారులను కోరడం జరిగినది ఈ యొక్క క్రీడాకారులో పాల్గొన్న వివిధ పాఠశాల పిడి వీడి ముఖర్జీ సంగం పాఠశాల పిడి శ్రీధర్ లోహిత పిడి శ్రీనివాస్ సంగెం కస్తూర్బా పాఠశాల పిటి పద్మ వివిధ పాఠశాల నుండి వచ్చేసిన పిడి అందరికీ క్రీడాకారులకు గీసుకొండ మండలం పిడి అందరికీ నా యొక్క ధన్యవాదములు.



# పొలం బాట పట్టిన ఉపాధ్యాయులు!!

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : కేటి దొడ్డి మండల పరిధిలోని నందిన్నె గ్రామంలో మంగళవారం ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పొలం బాట పట్టారు ఈ యొక్క కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం : డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి పొలాల వద్దకు వెళ్లి విద్యార్థులకు తల్లిదండ్రులకు విద్య పై అవగాహన కల్పించారు విద్యతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సూచన చేశారు అదేవిధంగా విద్యకు పేదరికం అడ్డు రాకూడదని అందుకే పేద ప్రజల విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఉచిత విద్య కోసం లక్షల ఖర్చు చేస్తుందని తెలియజెప్పారు దే విదంగా విద్యార్థులను తమ పొలాలకు తీసుకొని పోకూడదని హెచ్చరించారు పొలాల్లో ఉన్న విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించారు కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ నందిని జిహెచ్ఎంసి విజయ్ భాస్కర్,చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు పద్మ, నవీన్, పాఠశాల బృందం, వీరేశ్, నాగరాజు,సిఆర్పి శివరాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.!!






# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన.. జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయం నందు సిఎంఆర్ఎఫ్ చెక్కులను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ... పంపిణీ చేయడం జరిగింది..నియోజకవర్గంలోని పలు మండలంలోని గ్రామాలకు చెందిన కురువ హరిత తెలుగొనిపల్లి 21000/-, పి. శరణమ్మ మైల్లగడ్డ - 21500/- చిన్నయ్య వెంకటాపురం 44000/, ఆంజనేయులు భీంపురం 42000- పి. ఆంజనేయులు రాలంపాడ్ 48000/- రూపాయల చెక్కులను సరితమ్మ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి అందజేశారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండలాలు,గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు..!!





# గద్వాల చేనేత కార్మికుల సమస్యలు

## - ఎంపీ మల్లు రవి దృష్టికి

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : గద్వాల జిల్లా పర్యటనకు విచేసిన నాగర్ కర్నూల్ పార్లమెంటు సభ్యులు మల్లు రవి ని జోగులాంబ గద్వాల జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరితమ్మ ఆధ్వ ర్యంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడం రామకృష్ణ టిపిసిసి చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు చిన్ని నాగరాజు గారులి కలిసి జోగులాంబ గద్వాల జిల్లాలో చేనేత కార్మికుల సమస్యలను విన్నవించడం జరిగిందిగద్వాల పట్టణంలో చేనేత వృత్తిపై జీవనాధారం కొనసాగించే చేనేత కార్మికులు దాదాపుగా 60 శాతం చేనేత కార్మికులు కిరాయి ఇళ్లల్లో ఉన్నారని కావున 2008 సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 50 ఎకరాల హ్యాండ్లూమ్ పార్క్ నందు ఇళ్ల స్థలాలు (ప్లాట్లు) ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరడం జరిగిందిలిఅదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు ప్రకటించిన చేనేత రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని నూతనంగా ప్రకటించిన పథకాలను కూడా చేనేత కార్మికులకు అందుబాటులోకి తెచ్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది.!!



# జిల్లా కేంద్రంలో ఘనంగా సేవా లాల్ సేవ ఆవిర్భావ వేడుకలు!!

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : మంగళవారం గద్వాల్ జిల్లా కేంద్రంలో సేవా లాల్ సేవ ఆవిర్భావ దశాబ్ద వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఇంచార్జ్ మూడవత్ రవి నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు నెనావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేవ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ : జాతి ఐక్యతను చాటి చెప్పడమే సేవాలాల్ సేన ప్రధాన కర్తవ్యం స్వతంత్రం వచ్చి నేటికి 79 సంవత్సరాలు కావస్తున్నాప్పటికీ అలాగే ఈ రాష్ట్రంలో ఎన్ని అగ్రకులాల ప్రభుత్వాలు మారినప్పటికీ అమాయక లంబాడి బంజారా గిరిజనుల భవిష్యత్తు స్థితిగతులు మారే పరిస్థితి కనబడటం లేదు కావున ఈ దశాబ్ద కాలంగా చేసినటువంటి పోరాటాల ఫలితం రేపటి రూపానికి మరో మార్గ దర్శకంగా ఉండాలని ఈ రాష్ట్రంలో ఉన్న బడినటువంటి లంబాడి గిరిజన బిడ్డలను దృష్టిలో పెట్టుకొని సమర శంఖాన్ని పురించాలనే సంకల్పంతో ముందుకు కదులుతున్నాం ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నుంచావత్ నర్సింలు నాయక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేఖనాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాతలవత్ రవి నాయక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడవ ధాన్య నాయక్ రాష్ట్ర కార్యదర్శి నెనావత్ నరేంద్రనాయక్ రాష్ట్ర కార్యదర్శి మూడవత్ రూపుల నాయక్ గద్వాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ నరసింహ నాయక్ ఉపాధ్యక్షులు శ్రీను నాయక్ అధికార ప్రతినిధి విరేష్ నాయక్ మీడియా ఇన్చార్జ్ హనుమనాయక్ కోశాధికారి సురేష్ నాయక్ జిల్లా సాధు సంత్ అమ్రేష్ నాయక్ పూజారి మోతిలాల్ పూజారి సోమ్లా నాయక్ భాస్కర్ నాయక్ రాములు నాయక్ భీముడు నాయక్ శంకర్ నాయక్ శ్రీను నాయక్ గ్రామ ప్రజలు యువకులు అభిమానులు కమిటీ కార్యకర్తలు బంజర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు!!



## విశ్వ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు రెడ్డప్ప ఆకస్మిక మృతి



చౌడేపల్లి సెప్టెంబర్ 16
మండల విశ్వబ్రాహ్మణ అధ్యక్షుడు రెడ్డప్ప ఆకస్మికంగా మృతి చెందాడు గత 10 సంవత్సరాలుగా విశ్వబ్రాహ్మణులకు ఆయన అనేక సేవలు చేశారు గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ రెడ్డప్ప మృతి చెందారు ఆయన మృతికి మండలంలోని విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కార్యకర్తలు సంతాపాన్ని వ్యక్తం చేశారు

## నేడు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం.



కుప్పం,సెప్టెంబర్ 16 : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కుప్పంలోని ఏరియా ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ తులసి నాథ్ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులకు ఈ వివరాలను తెలిపారు. భారతదేశాన్ని ప్రపంచ దేశాలలోనే అగ్రకామిగా అభివృద్ధి చేస్తున్న నరేంద్ర మోడీ జన్మదినాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని ఆయన కోరారు.

## వీకోట ఎంపీడీవోగా వెంకటేశ్వరరావు



వీకోట సెప్టెంబర్ 16
వీకోట మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ గా వెంకటేశ్వరరావు మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టారు. నెల్లూరు జిల్లా అల్లూరు మండల ఏవో గా పని చేస్తున్న ఆయన పదోన్నతి పై వీకోటకు బదిలీ అయ్యారు. ఆయనకు ఎంపీపీ యువరాజ్, ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో ఈశ్వర్ అన్న మండల పరిషత్ సిబ్బంది శా లు వ కప్పి పుష్పగుచ్ఛమిచ్చి ఆహ్వానించారు.

# పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వద్దు

## -కమిషనర్ నరసింహ ప్రసాద్

చిత్తూరు సెప్టెంబర్ 16(
పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వద్దని చిత్తూరు కమిషనర్ నరసింహ ప్రసాద్ చెప్పారు.మంగళవారం కమిషనర్ నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుద్ధ్యపనులను తనిఖీ చేశారు.వెంగళరావు కాలనీలో వర్షపు నీరు వీధిల్లో నిలుస్తుందనే ఫిర్యాదుపై పరిశీలించారు. స్థానికంగా మురుగునీటి కాలువలను పరిశీలించి, చేపడుతున్న పారిశుద్ధ్య పనులపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. మురుగునీటి కాలువలకు అవుట్లెట్ లేకపోవడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని గుర్తించారు. కాలువలకు అవుట్లెట్ ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మురుగునీటి కాలువలను క్రమం తప్పకుండా శుభ్రం చేసి వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరపాలక పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, గ్యాంగ్ వర్కులపై అధికారులతో సమీక్షించారు. నగరంలోని ప్రధానరహదారుల వెంట బుష్ కటింగ్ పనులు జరుగుతున్నాయని,నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం గ్యాంగ్ వర్కులు, పారిశుద్ధ్య కార్యక్రమాలుజరుగుతున్నాయని ఎంహెచ్వో డా.పి.లోకేష్ వివరించారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.



## జిన్నారం మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన ఉట్ల మత్స్యశాఖ సంఘం

జిన్నారం : (శుభోదయం న్యూస్)
సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపల్ నూతన కమిషన్ తిరుపతి ని ఊట్ల మత్స్యశాఖ సంఘం నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుంకరబోయిన మహేష్ మాట్లాడుతూ,జిన్నారం మున్సిపల్ లో ఉట్ల చెరువు కుంటలపై ప్రత్యేకమైన నిఘా పెట్టాలని కమిషనర్ ను కోరడం జరిగింది.ఈ కార్యక్రమం లో సంగారెడ్డి జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ ఉట్ల సుంకర బోయిన మహేష్ ముదిరాజ్,ఉట్ల ముదిరాజ్ సంగం అధ్యక్షులు పూజారి రాజు, ఉట్ల మత్స్యశాఖ ప్రధాన కార్యదర్శి పూజారి బిక్షపతి, ఉప అధ్యక్షులు కప్పర మహేష్, బోగురు బాల్లేష్ ముదిరాజ్, డైరెక్టర్ లు బోగురు మల్లేష్,పూజారి శ్రీను సుంకర బోయిన కృష్ణ పూజారి శివరాజ్, పుట్టి బాబు, శిరుమని మల్లేష్ సుంకర బోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నరు.

# రామాయంపేటలో యూరియా కోసం క్యూలైన్ కట్టిన రైతులు






రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 16:- మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో గత 20 రోజులుగా యూరియా కోసం రైతులు ఎదురుచూస్తున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం నాడు ఉదయం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయానికి యూరియా లోడ్ వచ్చింది.ఈ విషయం తెలుసుకున్న రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మెదక్ ప్రధాన రహదారి నుండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయం వరకు క్యూలైన్ కట్టి బారులు తీరారు.రైతులు ఏలాంటి ఆందోళన చేయకుండా ఉండేందుకు వ్యవసాయ అధికారులు పోలీసులు వారిని సముదాయించి క్యూలైన్లు కట్టించి యూరియా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమకు ప్రభుత్వ అధికారులు ఒక్క బస్తా యూరియా ఇవ్వడం జరుగుతుందని ఆ బస్తా యూరియా ఒక ఎకరాకు కూడా సరిపోవడం లేదని,ఆ ఒక్క బస్తా యూరియా కోసం ఉదయం ఐదు గంటల నుండి తిండి తిప్పలు లేక గంటల తరబడి క్యూలైన్ లో నిల్చొవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు.వరి పైరుకు సరైన సమయంలో యూరియాను చల్లితే పంట బాగుంటుందని రైతులంటున్నారు.ఇలాంటి కొరత ఎప్పుడు రాలేదని దాంతో తాము లబోదిబో మంటున్నామని వాపోయారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు వెంటనే స్పందించి రైతులకు సక్రమంగా యూరియా పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులను కోరుతున్నారు.

## మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఉచిత వైద్యశిబిరం




రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 16:- మెదక్ రామాయంపేట పట్టణంలోని ఎస్సీ మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం నాడు మండల వైద్యాధికారిణి డాక్టర్ హరిప్రియ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ హరిప్రియ మాట్లాడుతూ డిగ్రీ కళాశాల విద్యార్థులకు వర్షాకాలం నేపథ్యంలో ఎలాంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండడానికి ప్రగతి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అన్ని పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు.విద్యార్థులకు కళాశాలలో ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.ప్రతిరోజు విద్యార్థులు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని అప్పుడు మనం ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా ఆరోగ్యంగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి డాక్టర్ హరిప్రియ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కార్పొరేటర్ ముద్దం మనోధైర్యం

**శ్రద్ధాంజలి ఘటించిన ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్.**

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్ ,( శుభోదయం న్యూస్), సెప్టెంబర్ 16:



ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ ఆర్.ఆర్ నగర్ లోని సీనియర్ సిటిజన్ రాజేశ్వరరావు వారి భార్య, మరి అదేవిధంగా ఫ్రెండ్స్ కాలనీ నివాసి వినోద్ కుమార్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించారు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి, మృతుల భౌతికాయానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మృతి చెందిన కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి తన ప్రగడ సానుభూతి తెలిపారు. ఆ భగవంతుడు వారి కుటుంబాలకు మనోధైర్యం కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రె జంగయ్య, మన్నే ఉదయ్ యాదవ్, పిట్ల రాజు ముదిరాజు, ఏడుకొండలు, సీనియర్ సిటిజన్ విజయ్ కుమార్, సుధాకర్, తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు



తెలంగాణ స్టేట్ బ్యూరో కడిదల రామారావు (శుభోదయం న్యూస్): గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 17వ డివిజన్ దూపకుంటలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను దేశాయిపేట్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మరియు వరంగల్ రామ్కిలో నూతన కలెక్టర్ భవనం సందర్శించినా కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ నూతన కలెక్టర్ ఆఫీసు పనులను త్వరత గతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు తెలియజేసినారు బడుగు బలహీన వర్గాల పేదల కలలను సాకారం అయ్యేలా అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మాట ఇచ్చిన ప్రకారం త్వరలోనే పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## విశ్వకర్మ జయంతి ఉత్సవాలకు ఆహ్వానం



గుమ్మడిదల : (శుభోదయం న్యూస్)
గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని దోమడుగులో తేదీ 17 బుధవారం విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా విశ్వకర్మ సంఘం సభ్యులు ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ విశ్వకర్మ భగవాన్ కృపతో నియోజకవర్గ ప్రజలు ఆనందంగా, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంగయ్య, వినోద్, బ్రహ్మచారి, పద్మాచారి, యాదయ్య చారి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బహిరంగంగా చెత్త వేస్తే కఠిన చర్యలు:

## - కార్పొరేటర్ మెట్టు కుమార్





పటాన్చెరు: (శుభోదయం న్యూస్)
కాలనీలలో రోడ్లమీద బహిరంగంగా చెత్త వేస్తే జిహెచ్ఎంసి సిబ్బందితో నిఘా ఏర్పాటు చేసి చెత్త వేసిన వారిపై ఫైన్ వేసి కఠిన చర్యలు తీసుకుంటామని అవసరమైతే జైలుకు పంపుతామని పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ హెచ్చరించారు. జి.హెచ్.ఎం.సి డిప్యూటీ కమిషనర్ సురేష్ తో కలిసి పటాన్చెరు డివిజన్ పరిధిలో వివిధ కాలనీలో బహిరంగంగా చెత్త వేసే ప్రదేశాలను సందర్శించారు. ఇకపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే ఉపేక్షించ వద్దని హెచ్చరించారు, వెంటనే చెత్తను తీసివేసి పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందితో నిఘా ఏర్పాటు చేసి చెత్త వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం శాంతినగర్ లోని బతుకమ్మ ఘాట్ ను సందర్శించి బతుకమ్మ పండుగ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తిగా శుభ్రం చేయాలని ఆదేశించారు.

## దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరాలు



గుమ్మడిదల : (శుభోదయం న్యూస్)
రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు సేవ పక్వాడ్ కార్యక్రమం లో భాగంగా గుమ్మడిదల మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఐలేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 75 వ జన్మదినం సందర్భంగా గుమ్మడిదలలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గోవర్ధన్ రెడ్డి,బీజేపీ సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, రామ్ రెడ్డి, సృజన, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి హయాంలోనే విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం.

### -మెడికల్ కాలేజీల విషయంలో వైసీపీ డ్రామాలు.

### -మాజీ శాసనమండలి సభ్యులు గౌని వారి శ్రీనివాసులు.

కుప్పం,సెప్టెంబర్ 16 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే విద్యావ్యవస్థలో విప్లమాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందని జరిగిందని మాజీ శాసన మండలి సభ్యులు మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గౌని వారి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధతో ప్రస్తుతం కూడా విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు కూడా నాణ్యమైన బ్యాగులను, పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో తమ ఉనికిని కోల్పోతామన్న భయంతోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రోజుకో అంశం మీద రాద్ధాంతం చేస్తున్నారన్నారు. ప్రస్తుతం మెడికల్ కాలేజీ ల మీద లేనిపోని డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు.1995 నాటికి 650 మెడికల్ సీట్లు మాత్రమే ఉండేవి, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు అయ్యాక 1282 మెడికల్ సీట్లు రావడం జరిగిందన్నారు. గతంలో జిల్లాకు ఓ వైద్య కళాశాల పెట్టడం జరిగిందన్నారు. వైద్యారోగ్య రంగంలో గేమ్ చేంజర్‌గా మారిందన్నారు. ప్రతి ఒక్క కిలోమీటరుకు ఒక ఎలిమెంటరీ స్కూల్, ప్రతి 3 కి.మీ. ఒక అప్పర్ ప్రైమరీ స్కూల్, ప్రతి 5 కి.మీ. ఒక హైస్కూల్, ప్రతి మండలంలో ఒక జూనియర్ కాలేజీ, రెవెన్యూ డివిజన్‌కు ఒక ఇంజనీరింగ్ కాలేజీ పెట్టడం జరిగిందన్నారు .ఇది విద్యా రంగంలో తెలుగుదేశం ప్రభుత్వం ముద్ర అన్నారు.ఇప్పుడు కొంత మంది మెడికల్ కాలేజీ ల మీద లేని పోనీ రాద్ధాంతం చేస్తున్నారన్నారు. మెడికల్ కాలేజీలకు వైసిపి ఖర్చు చేసింది, కేవలం 5 శాతం నిధులు మాత్రమే అన్నారు. 5 శాతం ఖర్చు చేసి మొత్తం కట్టేశాం అని గొప్పలు చెబుతున్నారన్నారు. గతంలో వాళ్ళు 50శాతం సీట్లు ఫ్రీ పెట్టారు, ఇప్పుడు కూడా అదే కొనసాగుతున్నదని




అన్నారు. పీపీపీ విధానంలో చేపట్టే మెడికల్ కాలేజీల్లో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కొనసాగుతాయని,ఒక పీరియడ్ ఆఫ్ టైం తరువాత అది ప్రభుత్వ ఆస్తి అవుతుందన్నారు. దీన్ని కొందరు రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఘాటుగా విమర్శించారు. ప్రజలు బుద్ధి చెప్పి 11 సీట్లకు పరిమితం చేసిన వైసీపీలో పనివర్తన రాలేదన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని తిరిగి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.



# దొంగ ఓట్లను అరికట్టండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి..

### జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ కరిముల్లా,

శ్రీకాళహస్తి సెప్టెంబర్ 16 : ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు, తిరుపతి జిల్లా మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ షేక్ కరీముల్లా , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ చిరంజీవి ఆధ్వర్యంలో భారత ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ నేతృత్వంలో, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశానుసారంగా నిర్వహిస్తున్న దొంగ ఓట్లను అరికట్టండి..ప్రజాస్వామ్యాన్ని కాపాడండి" అనే మహత్తర పోరాటానికి బలాన్ని చేకూర్చే విధంగా, రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు జరిగే సంతకాల సేకరణ కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలిపారు దొంగ ఓట్లను అరికట్టండి ప్రజాస్వామ్యాన్ని కాపాడండి అనే కార్యక్రమం నిర్వహించి ప్రజల వద్ద సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని పరిస్థితి మన దేశంలో లేనందుకు రాజ్యాంగాన్ని దుర్వినియోగం చేస్తున్నందుకు చాలా చింతిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ చిరంజీవి మాట్లాడుతూ స్వాతంత్రం సంపాదించుకొని దేశం సౌలభ్యం కోసం రాజ్యాంగాన్ని రచించుకుని ప్రజలకు ఓటు హక్కు కల్పిస్తే అటువంటి ఓటు హక్కును కూడా ప్రజలు సక్రమంగా వినియోగించుకోకుండా ఈవీఎం మిషన్లను పెట్టి ఓట్లను క్యాంపరింగ్ చేస్తూ ఉదాహరణకు హర్యానా రాష్ట్రంలో తీసుకోవచ్చని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సాధారణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొని, రాహుల్ గాంధీ పోరాటానికి పెద్ద ఎత్తున మద్దతు పలకటం చాలా సంతోషకరమైన విషయమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కాకానిపై పెట్టిన అక్రమ కేసులపై సిబిఐ దర్యాప్తు జరిపించాలి..



**-వైకాపా నాయకులు డిమాండ్...**

**- తులసియాదవ్ అనుచరులు కార్నర్ మీటింగ్.**

మనుబోలు. 16.9.2025.( మండలంలోని జట్లకొండూరు పంచాయతీ లోమంగళవారం పత్రిక సమావేశం పెట్టిన వైస్సార్సీపీ ఎస్. సి. సెల్ నాయకులు వార్డు మెంబర్ బధిపూడి సురేష్, మరియు ముదివర్తి సాయి
మాజీ మంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి పై పెట్టిన కేసులపై సిబిఐ దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు.వెంకటాచలం మండలం లో మీరు ఎత్తిన అక్రమ గ్రావెల్ కి పర్మిషన్ ఉంటే చూపించండి, ఎంత పర్మిషన్ వున్నాయి, ఎక్కడ ఉంటే ఎక్కడ గ్రావెల్ ఎత్తి తొలడం జరిగింది మీడియా సాక్షిగా కాకాణి గారు,సోమిరెడ్డి గారు అందరం కలిసి వెల్దాము అని చెప్పడం జరిగింది, అలాగే కాకాణి గారి మీద పెట్టిన అక్రమ కేసులు అన్ని కూడా రాజకీయ కక్షతో పెట్టిన కేసులు అన్ని ప్రజలందరికి తెలుసు అని చెప్పడం జరిగింది.గ్రావెల్ తవ్వకాల మీద, అక్రమ కేసుల మీద %జదీ×% విచారణ చేయండి మీ ప్రభుత్వం మీరే విచారించండి అని సోమిరెడ్డి గారికి సవాల్ విసరడం జరిగింది.దానికి సోమిరెడ్డి గారు సమాధానం చెప్పలేక వాళ్ళ టిష్యూ పేపర్స్ చేత సమాధానం చెపించడం జరిగింది,నిన్న పత్రిక సమావేశంలో రాజా గౌడ్ మాట్లాడిన మాటలకూ మేము సమాధానంగ,ఈయన రాసుకునే పేపర్ కి ఎక్కువ టిషు పేపర్ కి తక్కువ,ఈ రాజా గౌడ్ రాత్రి అనుకుని ఉదయాన మాట్లాడినట్టు వున్నాడు,
అధికారం,పోలీసుల అండ భలం తో అధికార మధం తో మాట్లాడుతున్నావు,నువ్వు మాట్లాడిన ప్రతి మాట నీకు గుర్తు వచ్చేరోజు కచ్చితంగ వస్తుంది, ఎలా తిరుగుతావో రా అని మాట్లాడుతున్నావు, మేము వస్తాము నువ్వు అధికార భలం, పోలీస్ ల భలం లేకుండా నువ్వు రా గలవా అని మేము అడుగుతున్నాము, నీకు అసలా అంత సత్తా వుందా,తులసి అన్న ముందు నువ్వు ఒక పిల్ల భాచావి గుర్తుంచుకో.ప్రతిపక్షం లో ఎక్కడ కూడ కనిపియ్యకుండా తిరిగిన నువ్వా మా కాకాణి అన్న గురుంచి మాట్లాడేది, ప్రతిపక్షం లో అధికార పార్టీ నాయకులతో బెరసారాలు చేసుకుని పనులు జరిపించుకున్న నువ్వు కూడా మాట్లాడుతున్నావు, నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు,
అధికారం లేక పోతే నీ పరిస్థితి ఏంటి నువ్వు రోడ్ మీద తీరగ గలవ, రాజకీయ విమర్శలు రాజకీయంగా నే ఉండాలి వ్యక్తి గతంగా మాట్లాడితే, మేము కూడా నువ్వు చెప్పినటే సమాధానం చెప్పగలం.
మీలాంటి వాళ్ళు కాకాణి అన్న గారిని జగన్ గారిని విమర్శించే స్థాయి కాదు గుర్తుంచుకోండి.
తులసి అన్న భాచ్చానో ఏందో 2024 ఎలక్షన్ లో సర్వేపల్లి నియోజక వర్గం కి మొతం తెలుసు,
ప్రజలకు ఎక్కడ కష్టం వచ్చిన అక్కడకి వచ్చి నిలబడి పార్టీ లకు అతీతంగా కలిసి పోయి పని చేసి అ కష్టాలని తీర్చే గొప్ప ప్రజా నాయకుడు,
కాకాణి అన్న గారి సహాయ సహకారాలతో,తులసి అన్న దగ్గరుంది పంచాయతీ లో ప్రతి పనులు చేసి పంచాయతీ ని అభివృద్ధి బాటలో నడిపించాడు.
ముందు ఈ విమర్శలు మాని కాకాణి అన్న గారు చెప్పిన సవాల్ కి సోమిరెడ్డి గారి చేత సమాధానం చేపించండి.పై కార్యక్రమం లో నావూరు శంతోస్,కసుమురు సునీల్, మంద పరశురామ్, దిలీప్, పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

: కార్వేటినగరం



: కార్వేటినగరం లో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి పాలు పెరుగు తేనె చందనం పసుపు కొబ్బరి నీళ్లతో అభిషేకించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయం దర్శించుకున భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, కమిటీ సభ్యులు రాధాకృష్ణ యాదవ్, వినయ్, గోవింద స్వామి, తులసి, సెల్వి, అమరావతి కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## తంగేళ్లపాలెం పిఎసిఎస్ చైర్మన్, సభ్యుల, ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి,

తొట్టంబేడు సెప్టెంబర్ 16



: శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం తంగేళ్ల పాలెం పిఏసిఎస్ చైర్మన్ భాస్కర్ ముదిరాజ్, సభ్యులు ధనంజయులు, బత్తయ్య ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొని, అనంతరం వారి దగ్గర ప్రమాణ స్వీకారం చేపించారు, అదేవిధంగాచైర్మన్, సభ్యులకు ఎమ్మెల్యేశుభాకాంక్షలు తెలిపి, రైతులకు ఉపయోగపడే ప్రతి పనిని ముందుండి చేయాలని ఎమ్మెల్యే చైర్మన్ కు సభ్యులకు సూచనలు ఇచ్చారు.ముందుగా చైర్మన్,సభ్యులు ఎమ్మెల్యేబొజ్జల సుధీర్ రెడ్డిని ఘనంగా సన్మానించి, ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుకోలా ఆనంద్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు గాలి మురళి నాయుడు, డాక్టర్ ఉమేష్, మండల అధ్యక్షులు రావెళ్ల మునిరాజ నాయుడు, రంగినేని చెంచయ్య నాయుడు,కన్నలి ప్రతాప్ రెడ్డి, సీఈవో చిరంజీవి రెడ్డి,మండల నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు

# టీటీడీ ఈవోకు శుభాకాంక్షలు తెలిపిన టిటిడి పాలక మండలి

## భక్తులకు మరింతగా సేవ చేసేందుకు కృషి చేస్తా : టిటిడి ఈవో

తిరుమల, 2025 సెప్టెంబర్ 16
టీటీడీ ఈవోగా రెండోసారి బాధ్యతలు చేపట్టిన శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ కు టిటిడి పాలక మండలి చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు, పాలకమండలి సభ్యులు శుభాకాంక్షలు తెలియజేశారు.తిరుమలలోని అన్నమయ్య భవన్ లో మంగళవారం టిటిడి పాలక మండలి సమావేశం జరిగింది. టిటిడి ఈవోగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారి బోర్డు సమావేశానికి హాజరైన ఈఓను టిటిడి చైర్మన్, సభ్యులు స్వాగతించి, అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.
గతంలో ఈఓగా పనిచేసిన శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ కు ఉన్న అనుభవం భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడంలో, టీటీడీని అభివృద్ధి దిశగా నడిపించడంలో ఉపయోగపడుతుందని పాలకమండలి సభ్యులు ఆకాంక్షించారు.టీటీడీ ఈవోగా రెండవసారి అవకాశం ఇచ్చిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు



గారికి శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ కృతజ్ఞతలు తెలిపారు. బోర్డు సలహాలు, సహకారంతో భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తానని ఈవో తెలిపారు.అంతకుముందు టిటిడి చైర్మన్ మరియు బోర్డు సభ్యులు ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్ ను సన్మానించారు.

## పిఎసిఎస్ చైర్మన్‌ను అభినందించిన బొడుగు ముని రాజా యాదవ్..

తిరుపతి, సెప్టెంబర్ 16 :



ఏర్పేడు పిఎసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కందాటి మహేష్ రెడ్డిని మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లా బీసీ సంక్షేమ సంఘం మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి, ఏర్పేడు మండల తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బడుగు మునిరాజా యాదవ్ శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. అలాగే పిఎసిఎస్ డైరెక్టర్ కృష్ణవేణికి శాలువతో సత్కరించి పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా మునిరాజు యాదవ్ మాట్లాడుతూ భవిష్యత్తులో కందటి మహేష్ రెడ్డి మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. కందాటి మహేష్ రెడ్డి చైర్మన్ గా బీసీలకు తమ వంతు సహాయ సహకారాలు అందించి వారి అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి,మండల నాయకులు పేరం ధనుంజయ నాయుడు, కన్నలి మోహన్ రెడ్డి, రాగినేని చెంచయ్య నాయుడు, మోహన్ నాయుడు, శివశంకర్, రెడ్డి సూరి నాయుడు, మాజీ మండల అధ్యక్షులు పున్నారావు పార్టీ పరిశీలకులు అంకమ్మ చౌదరి, కేశినేని సుబ్రహ్మణ్యం, దేవేందర్ నాయుడు మాజీ వైస్ ఎంపీపీ మురుగయ్య, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు నాయుడు అధ్యక్షతన వహించారు.